సంపుటి : 18
సంచిక : 229
Vol : 18
Issue : 229

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

పీపుల్స్‌డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, బుధవారం 11 నవంబర్ 2026
Warangal, Wednesday 11 November 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



www.epaper.peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts



ప్రజా రవాణాలో కొత్త వెలుగులు

ప్రయాణీకుల భద్రత, మెరుగైన సౌకర్యాలపై నజర్

కీలక బస్టాండ్లలో స్మార్ట్ సేవలు...

రద్దీ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

సీసీ కెమెరాలతో పటిష్ట భద్రత

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా బస్సుల్లో ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా 'తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ' కీలక నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. బస్ స్టేషన్లలో రద్దీ నిర్వహణను సమర్థవంతంగా చేపట్టడంతో పాటు, ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు సంస్థ సరికొత్త కార్యాచరణ సిద్ధం చేసింది. ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగుపరచడం, బస్ స్టేషన్ల నిర్వహణను బలోపేతం చేయడం, ప్రయాణీకుల రాకపోకలు సజావుగా సాగేలా చూడటంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన బస్ స్టేషన్లలో వసతులను మరింత విస్తరించడం కోసం యాజమాన్యం ప్రత్యేక చర్యలు చేపడుతోంది.

ఇందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ప్రతిరోజూ 5,000 మందికి పైగా ప్రయాణికుల రద్దీ ఉండే 86 ప్రధాన బస్ స్టేషన్లను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే ప్రత్యేకంగా గుర్తించి, ఆ ప్రదేశాలలో మెరుగైన ప్రయాణీకుల సమాచార మరియు ప్రసార సౌకర్యాలను

(మిగతా 2లో...)

మెట్రోకు కొత్త దోస్తు



ట్రాఫిక్ కష్టాలకు కొత్త పరిష్కారం

పాడ్ కార్లతో ప్రయాణ విప్లవం...

నగర రవాణాకు కొత్త ఊపు

10 టెర్మినల్స్ ప్రతిపాదన...

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం మరో కొత్త ప్రాజెక్టుపై దృష్టి సారించింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలకు అనుసంధానంగా పాడ్ కార్లను ప్రవేశపెట్టేందుకు ప్రతిపాదించిన పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పీఆర్‌టీఎస్) ప్రాజెక్టుపై హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్, ఉమ్మా అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మార్గాలు, డిపోల ఏర్పాటుపై అధ్యయనం చేపట్టారు. అధ్యయన సంస్థ లీ అసోసియేట్స్ గుర్తించిన వివరాల ప్రకారం.. పాడ్ కార్ల డిపోల నిర్వాణానికి సుమారు 185 ఎకరాల భూమి అవసరం కానుంది. కూకట్‌పల్లి, హైటెక్‌సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ తదితర ప్రాంతాల్లో డిపోల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించారు. ఈ భూములు వివిధ ప్రభుత్వ సంస్థల పరిధిలో ఉండటంతో వాటి కేటాయింపు కోసం సంబంధిత శాఖలకు లేఖలు

(మిగతా 2లో...)

దీపావళికి ఆన్‌లైన్ కళ

స్వీట్ల నుంచి బంగారం వరకు...

భారతీయులు ఎక్కువగా కొన్నది ఏంటో తెలుసా?

క్విక్ కామర్స్‌లో కాసుల వర్షం

డిజిటల్‌లో పండుగ జోరు..



పీపుల్స్‌డైరీ-బిజినెస్ డెస్క్ : పండుగలు వచ్చాయంటే భారతీయుల షాపింగ్ సందడి మామూలుగా ఉండదు. ముఖ్యంగా దీపావళి సమయంలో స్వీట్లు, పూలు, పూజా సామగ్రి, కొత్త బట్టలు, బహుమతులు కొనుగోలు చేస్తుంటారు. ఒకప్పుడు వీటిని కొనాలంటే మార్కెట్లకు, షాపులకు వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్స్ అందుబాటులోకి రావడంతో ఇంటి వద్దకే నిత్యావసర వస్తువుల నుంచి బంగారు నాణేల వరకు డెలివరీ అవుతున్నాయి.

(మిగతా 2లో...)

లోగుట్టు 'మియా'కు ఎరుక

వెల్తుర్లపల్లి, నారాయణగిరిపల్లి భూముల వ్యవహారంలో ఏం జరుగుతుంది?



2లో..

మామమియా వెనుక మర్మమేమిటి...!

ప్రభుత్వ భూమిపై వాలుతున్న గద్దలు

అధికారులు ఉన్నటా... లేనట్టా...?

ఇంత జరుగుతున్నా యంత్రాంగంలో చలనమేది?

సర్వే నెంబర్లతో మాయాజాలం...

పీపుల్స్‌డైరీ-వెంకటాపూర్

'ఏవర్' తీసేవారేరా?



- కలెక్టరేట్ సాక్షిగా 'పవర్‌సింగ్' ఆగడాలు...
- కిందిస్థాయి ఉద్యోగులపై కర్రపెత్తనం
- ఏకంగా కలెక్టర్ పేరును వాడుకుంటూ అక్రమాలు?
- అతడి భార్యపైనా అవినీతి ఆరోపణలు...
- అయినా స్పందించని ఉన్నతాధికారులు, కలెక్టర్
- చీడ'పీడ'విరగడయ్యేదెన్నడు...?

2లో

గాలిలో విషం... గుండెల్లో భయం

ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన పట్టణం ఇదేనట...



టీజీపీఎస్సీ పూర్తిస్థాయి ప్రక్షాళన

యూపీఎస్సీ తరహాలో తీర్చిదిద్దుతాం

బీఆర్ఎస్ హయాంలో అంతా గంతరగోళం

బోర్డులో చిత్తశుద్ధి కలిగిన వారిని నియమించాం

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో పారదర్శకంగా, సమర్థంగా పనిచేసే సంస్థగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. గతంలో టీఎస్‌పీఎస్సీ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని, కమిషన్ బోర్డులో సరైన అవగాహన, అనుభవం లేని వ్యక్తులను నియమించడం వల్లే నియామక ప్రక్రియలో గందరగోళం ఏర్పడిందని విమర్శించారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కమిషన్‌ను ప్రక్షాళన చేసి, అనుభవం, చిత్తశుద్ధి కలిగిన (మిగతా 2లో)

2లో

లోన్ యాప్ వేధింపులు..





హైదరాబాద్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య..!

అడవిలో అరుదైన దృశ్యం

పులి వెంటాడింది.. ఎలుగు పరుగెత్తింది!

నల్లమలలో వన్యప్రాణుల సందడి!

పీపుల్స్‌డైరీ-అమ్రాబాద్ : నల్లమల అడవిలో వన్యప్రాణుల మధ్య చోటుచేసుకున్న ఓ ఆసక్తికర ఘటన పర్యాటకులను ఉత్కంఠకు గురిచేసింది. అడవిలో స్వేచ్ఛగా సంచరిస్తున్న పెద్దపులి.. ఓ ఎలుగుబంటిని వెంటాడటంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉత్కంఠభరితంగా మారింది. సాధారణంగా అడవిలో వన్యప్రాణులను చూసేందుకు వెళ్లే పర్యాటకులకు ఈసారి అనూహ్యమైన దృశ్యం కనిపించింది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సఫారీ కోసం అడవిలోకి వెళ్లిన పర్యాటకులకు పెద్దపులి, ఎలుగుబంటి ఎదురుపడ్డాయి. (మిగతా 2లో...)

కాలుష్యానికి కేరాఫ్ 'లోని' టౌన్

పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా దీపావళి సంబరాలు అంబరాన్ని తాకాయి. అయితే దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. బాణసంచా కాల్చడంపై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించినా వాటి వినియోగం మాత్రం ఆగలేదు. దాంతో దేశ రాజధానిలో గాలి నాణ్యత మరింతగా దిగజారింది. ఈ ఏడాది దీపావళి రోజున గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంత స్థాయిలో వాయు కాలుష్యం నమోదైనట్లు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇక నగరమంతా దట్టమైన పొగమంచు, కలుషిత గాలి కలిసి కమ్ముకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే దిల్లీ నుంచి కేవలం 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న 'లోని' అనే పట్టణం.. ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన పట్టణంగా నిలిచింది. లోని పట్టణంలోని పీఎం 2.5 స్థాయిలు సరాసరిగా 112.5 గా ఉన్నాయి. వరల్డ్ బ్యాంక్ రికమండ్ చేసిన లిమిట్ ను దాదాపు 22 సార్లు అధిగమించినట్లు స్పష్టమైంది.

ఇక పరిశ్రమల నుంచి విష వాయువులు, గుంతలు పడిన రోడ్ల కారణంగా వచ్చే దుమ్ము, ధూళి అలాగే ప్రస్తుతం లోని పట్టణంలో నిర్మాణంలో ఉన్న భవంతులు కారణంగా అక్కడ గాలి నాణ్యత క్షీణించినట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. (మిగతా 2లో...)

'పవర్' తీసేవారేలేరా?

- కలెక్టరేట్ సాక్షిగా 'పవర్‌సింగ్' ఆగడాలు...
- కిందిస్థాయి ఉద్యోగులపై కర్రపెత్తనం
- ఏకంగా కలెక్టర్ పేరును వాడుకుంటూ అక్రమాలు?
- అతడి భార్యపైనా అవినీతి ఆరోపణలు...
- అయినా స్పందించని ఉన్నతాధికారులు, కలెక్టర్
- చీడ'పీడ'విరగడయ్యేదెన్నడు...?

పీపుల్స్‌డైరీ-మహబూబాబాద్:

మానుకోటలో కిందిస్థాయి ఉద్యోగులను వేధి స్తున్న పవర్‌సింగ్ కలెక్టరేట్‌ని వీడి ఎప్పుడు వెళ్ళిపోతాడు.. మాకు ఎప్పుడు స్వేచ్ఛ వస్తుంది... అని కలెక్టరేట్ ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని సమాచారం. కలెక్టర్ పేరు చెప్పి పవర్ సింగ్ కిందిస్థాయి సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నాడని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఉద్యోగుల ఆరోపణల ప్రకారం.. పవర్ సింగ్ కలెక్టర్ పేరును అడ్డుపెట్టుకుని.. కిందిస్థాయి సిబ్బం దిపై ఒత్తిడి తెస్తున్నాడని ఆరోపణ. ఫైళ్లు ఆపడం.. బిల్లులు ఆపడం.. ఇంక్రిమెంట్ ఫైళ్లు పెండింగ్ లో పెట్టడం.. చెక్కులు ఇవ్వకపోవడం.. ఇవన్నీ ఆ వేధింపుల్లో భాగమేనని ఉద్యోగులు వాపోతున్నారు. మేము సొంత డబ్బులు పెట్టి మీటింగ్ లు పెట్టాం.. బిల్లులు రావడం లేదు.. అడిగితే బెదిరింపు లకు పాల్పడుతున్నాడని అని మండల స్థాయి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భార్యకు అనుకూల పోస్టింగ్..?

అతని భార్యపై ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా.. ఎలాంటి చర్యలు లేకుండా పవర్ సింగ్ కాపాడుతున్నాడని కలెక్టరేట్ వర్గాల్లో సమాచారం. ఉద్యోగుల ఆరోపణల ప్రకారం.. భార్యపై పలుమార్లు ఫిర్యాదులు వచ్చాయని.. అవినీతి ఆరోపణలు.. విధుల్లో నిర్లక్ష్యం.. ఫైళ్లలో అక్రమాలు.. ఇలా పలు అంశాలపై ఫిర్యాదులు వచ్చినట్టు చెబుతున్నారు. కానీ ఆ



ఫిర్యాదులపై ఇప్పటి వరకు ఎలాంటి విచారణ జరగలేదని.. ఏ చర్యలు తీసుకోలేదని.. ఆ ఫైళ్లన్నీ కలెక్టరేట్ లోనే మూలన పడ్డాయని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు.

సామాన్య ఉద్యోగికి ఒక న్యాయం.. వీరికి మరో న్యాయమా..?

కలెక్టరేట్ లో సామాన్య ఉద్యోగి చిన్న తప్పు చేస్తే.. వెంటనే మెమో.. వెంటనే విచారణ.. వెంటనే బదిలీ.. కానీ ఇక్కడ మాత్రం.. ఎన్ని ఆరోపణలు వచ్చినా.. ఎలాంటి చర్య లేదని ఉద్యోగులు నిలదీస్తున్నారు. అధికారం ఉంటే.. ఆరోపణలు కూడా మాయమైపోతాయా..? అని కిందిస్థాయి సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదు చేసిన వారినే.. నీ సంగతి చూస్తా అని బెదిరిస్తున్నాడని.. అందుకే చాలా మంది ఉద్యోగులు భయంతో నోరు మెదపడం లేదని సమాచారం.

ఒక్కరి కోసం.. ఇంత మంది ఉసురు..?

ఒక్క ఉద్యోగిని కాపాడడం కోసం.. ఇంత మంది ఉద్యోగుల ఉసురు పోసుకోవడం ఎంతవరకు న్యాయం..? అని సామాజిక వేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టరేట్ అంటే ప్రజలకు సేవ చేయాల్సిన చోటు.. అక్కడే ఉద్యోగులు భయంతో పని చేయాల్సిన పరిస్థితి వస్తే.. ప్రజల పనులు ఎలా అవుతాయి..? అని ప్రజలు నిలదీస్తున్నారు.

కలెక్టర్ స్పందించాలి..!

ఈ వ్యవహారంపై మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి.. పవర్ సింగ్ పై విచారణ చేపట్టాలని ఉద్యోగులు, సామాజిక వేత్తలు డిమాండ్ చేస్తున్నారు. కలెక్టర్ పేరుతో పవర్ సింగ్ కింది స్థాయి సిబ్బందిని వేధిస్తున్నాడనే ఆరోపణపై విచారణ చేపట్టాలి.. బిల్లులు, ఇంక్రిమెంట్ ఫైళ్లు, చెక్కులు ఎందుకు పెండింగ్ లో ఉన్నాయో తేల్చాలి.. భార్య పోస్టింగ్ లో నిబంధనలు పాటించారా.. లేదా.. అని పరిశీలించాలి.. భార్యపై వచ్చిన ఫిర్యాదులు ఎన్ని..? వాటిపై ఎందుకు విచారణ జరగలేదు..? అని నిగ్గు తేల్చాల్సి ఉంది. ఆ ఫిర్యాదులను ఎవరు తొక్కిపెట్టారు..? పవర్ సింగ్ పాత్ర ఏంటి..? అని తేల్చాలి.. వీటిపై పూర్తి స్వతంత్ర విచారణ జరిపి.. నిజాలు బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

కలెక్టరేట్ లో స్వేచ్ఛ ఎప్పుడు..?

ఉద్యోగులు కోరుకుంటున్నది ఒక్కటే.. భయం లేకుండా పని చేసుకునే స్వేచ్ఛ.. ఫైళ్లు సకాలంలో క్లియర్ అయ్యే పరిస్థితి.. అధికారుల వేధింపులు లేని వాతావరణం.. అవినీతికి.. వేధింపులకు అడ్డుకట్ట వేసి.. కలెక్టరేట్ ను కాపాడాలని మహబూబాబాద్ జిల్లా ప్రజలు, ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు..!

లోగుట్టు 'మియా'కు ఎరుక..!

- వెల్తుర్లపల్లి, నారాయణగిరిపల్లి భూముల వ్యవహారంలో ఏం జరుగుతుంది?
- మామమియా వెనుక మర్మమేమిటి...!
- ప్రభుత్వ భూమిపై వాలుతున్న గద్దలు
- అధికారులు ఉన్నటా... లేనట్టా...?
- ఇంత జరుగుతున్నా యంత్రాంగంలో చలనమేది?
- సర్వే నెంబర్లతో మాయాజాలం...

పీపుల్స్‌డైరీ-వెంకటాపూర్ : వెల్తుర్లపల్లి - నారాయణగిరిపల్లి పరిధిలోని సర్వే నెంబర్ 874లోని ప్రభుత్వ భూముల వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. 874లో ఏం జరుగుతుంది..? 875 పేరు చెప్పి 874లోకి చొరబడుతున్నారనే ఆరోపణలు ఇప్పుడు ఆ గ్రామంలోనే కాదు.. చుట్టుపక్కల గ్రామాల్లోనూ చర్చకు దారితీస్తున్నాయి.

గ్రామస్తుల ఆరోపణల ప్రకారం.. 874 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి అని చెబుతున్నారు. అయితే 875 సర్వే నెంబర్ పేరుతో.. 874లోకి చొరబడుతున్నారనే ఆరోపణ ఇప్పుడు బయటకు వచ్చింది. 875 సర్వే నెంబర్ గురించి పూర్తి ఆధారాలు మామ మియా దగ్గర ఉన్నాయా..? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. 875కి సంబంధించిన రికార్డులు.. హద్దులు.. మ్యాప్‌లు.. అన్నీ బయటపెడితేనే నిజాలు తెలుస్తాయని వారు అంటున్నారు.

మామ మియాకు ప్రభుత్వ భూములకు ఉన్న సంబంధం ఏంటి..?

ఈ వ్యవహారంలో ఇప్పుడు అందరూ అడుగుతున్న ప్రశ్న ఒక్కటే.. మామ మియాకు ప్రభుత్వ భూములకు ఉన్న సంబంధం ఏంటి..? అని.

ఆ ఊరి పుట్టుపూర్వోత్తరాలు.. మేనమామకు తెలుసు అన్నట్టు.. ఆ ఊరు మొత్తం చిట్టా మామమియా దగ్గర ఉందా..? అని గ్రామస్తులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ప్రతి సర్వే నెంబర్ గురించి.. ప్రతి భూమి గురించి.. మియాకు అంత క్షుణ్ణంగా ఎలా తెలుసు..? అని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రైస్ మిల్ స్థలం ఏ నెంబర్ లో వస్తుంది..?

ఇక్కడే మరో కీలక ప్రశ్న.. రైస్ మిల్ అడుగు ఏ నెంబర్ లో వస్తుంది..? అనే ప్రశ్న తలెత్తుతోంది. రైస్ మిల్ 874లో ఉందా..? 875లో ఉందా..? అసలు ఆ మిల్లుకు సంబంధించిన హద్దులు ఎక్కడి వరకు ఉన్నాయి..? అనే విషయంపై సర్వే చేయిస్తేనే నిజాలు బయటపడతాయని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మియాకు ఈ విషయాలన్నీ తెలిసి ఉంటాయా..? అని వారు ప్రశ్నిస్తున్నారు.

ఎమ్మెల్యే మియాకే చెప్పడంలో అనుమానాలు..!

ఎమ్మెల్యే మియాకే చెప్పడం.. ఇదే ఇప్పుడు అనుమానాలను మరింత బలపరుస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేకు అసలు నిజాలు చెప్పేది ఎవరు..? మియా చెప్పిందే నిజమా..? అధికారులు స్వయంగా క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పరిశీలించారా..? లేక మియా చెప్పిన మాటలతోనే నిర్ణయాలు జరుగుతున్నాయా..? అని గ్రామస్తులు నిలదీస్తున్నారు.

అసలు ఏం జరుగుతుంది..?

గ్రామంలో జరుగుతున్నది ఏంటి..? 874 ప్రభుత్వ భూమిని కబ్జా చేసే ప్రయత్నమా..? 875 పేరుతో 874ను మింగేసే కుట్రా..? లేక ఇదంతా రికార్డుల్లో ఉన్న తేడాల వల్ల వచ్చిన గందరగోళమా..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అధికారులు స్పందించాలి..!

ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి.. విచారణ చేపట్టాలని గ్రామస్తులు, సామాజిక వేత్తలు డిమాండ్ చేస్తున్నారు. 874 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి ఎంత ఉంది.. ఎవరి ఆక్రమణలో ఉంది.. అని తేల్చాలి.. 875 సర్వే నెంబర్ కు సంబంధించిన పూర్తి రికార్డులు బయటపెట్టాలి.. 875 పేరుతో 874లోకి చొరబడ్డారనే ఆరోపణపై విచారణ జరపాలి.. రైస్ మిల్ అడుగు ఏ సర్వే నెంబర్ లో వస్తుందో సర్వే చేసి తేల్చాలి.. మామ మియా పాత్ర ఏంటి..? ఎమ్మెల్యేకు ఎవరు.. ఏం చెప్పారు..? అని నిగ్గు తేల్చాలి.. వీటిపై పూర్తి స్వతంత్ర విచారణ జరిపి.. నిజాలు బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజల సొత్తు.. దాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులదే..!

ప్రజా రవాణాలో కొత్త వెలుగులు...

(మొదటి పేజీ తరువాయి)

అందు బాటులోకి తీసుకువచ్చింది. ఈ 86 బస్ స్టేషన్లన్నింటిలోనూ ప్రయాణికుల అవసరం కోసం ఒక కంట్రోలర్ ను నియించడంతో పాటూ ప్రత్యేక విచారణ, సంప్రదింపు నంబర్లను ఏర్పాటు చేశారు.

దీనివల్ల ప్రయాణికులు తమకు కావలసిన బస్సు సర్వీసులు మరియు సమయాలకు సంబంధించిన వివరాలను ఎలాంటి ఆటంకం లేకుండా తెలుసుకోగలుగుతారు. అంతేకాకుండా బస్సు కార్యకలాపాలపై స్పష్టమైన మరియు తాజా సమాచారాన్ని అందించేందుకు వీలుగా కొత్త బస్సు టైమ్‌టేబుల్ బోర్డులను కూడా అన్ని బస్ స్టేషన్లలో త్వరలోనే ప్రదర్శించనున్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీసులకు సంబంధించి ముఖ్యంగా మొదటి మరియు చివరి బస్సు సమయాల గురించి క్రమం తప్పకుండా సమాచారం అందించేందుకు బస్ స్టేషన్లలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత, బస్ స్టాండ్లలో రద్దీ నిర్వహణ మరియు కార్యకలాపాల పర్యవేక్షణను మరింత పటిష్టం చేసేందుకు త్వరలో అన్ని బస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.

ఈ ప్రతిపాదిత సీసీటీవీ వ్యవస్థలను సంబంధిత ప్రాంతీయ కార్యాలయాలు, ప్రధాన కార్యాలయానికి నేరుగా అనుసంధానిస్తారు. దీనివల్ల ప్రయాణీకుల రాకపోకలు, బస్ స్టాండ్లలో రద్దీ పరిస్థితులు మరియు బస్ స్టేషన్ కార్యకలాపాలను కేంద్రీకృత పర్యవేక్షణ ద్వారా నిరంతరం సమర్థవంతంగా పరిశీలించడానికి వీలవుతుంది. టీజీఎస్ఆర్టీసీ బస్ స్టేషన్లలో ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడం, రద్దీ నిర్వహణను నిర్ధారించడం, సురక్షితమైన, మరింత సౌకర్యవంతమైన, మెరుగైన వ్యవస్థీకృత ప్రయాణాన్ని అందించడమే యాజమాన్యం ప్రధాన ఉద్దేశ్యం.

దీపావళికి ఆన్‌లైన్ కళ

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది దీపావళి సందర్భంగా భారతీయులు ఆన్‌లైన్‌లో ఏయే వస్తువులు ఎక్కువగా కొనుగోలు చేశారు? ఏ స్వీట్లకు ఎక్కువ డిమాండ్ వచ్చింది? బంగారం, వెండి నాణేల కొనుగోళ్లు ఎలా సాగాయి? అనే ఆసక్తికర విషయాలను స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో వెల్లడించిన వివరాలు తెలియజేస్తున్నాయి.

ఈ దీపావళికి క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లో పండుగ కొనుగోళ్లు భారీగా పెరిగాయి. ముఖ్యంగా గిఫ్ట్ హ్యాంపర్లు, స్వీట్లు, స్నాక్స్, పూజా సామగ్రి, పూలు, అలంకరణ వస్తువులకు వినియోగదారుల నుంచి మంచి స్పందన వచ్చింది. జెప్టో వెల్లడించిన వివరాల ప్రకారం.. గత దీపావళితో పోలిస్తే ఈసారి పండుగ గిఫ్ట్ హ్యాంపర్ల ఆర్డర్లు మూడు రెట్లు పెరిగాయి. దీపాల కొనుగోళ్లు కూడా భారీగా నమోదయ్యాయి. పండుగ సమయంలో ఏకంగా 4.68 లక్షల దీపాల ఆర్డర్లు వచ్చినట్లు సంస్థ తెలిపింది. పూలు, పూలమాలల ఆర్డర్లు గత ఏడాదితో పోలిస్తే 2.5 రెట్లు పెరిగాయి.

స్వీట్లలో కాజు కట్లీకి భారీ డిమాండ్

దీపావళి అంటే స్వీట్లు తప్పనిసరి. ఈసారి స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో అత్యధికంగా ఆర్డర్ చేసిన స్వీట్లలో కాజు కట్లీ మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత మోతీచూర్ లడ్డూ, బేసన్ లడ్డూలకు ఎక్కువ డిమాండ్ వచ్చింది. మరోవైపు జెప్టోలో అత్యధికంగా ఆర్డర్ చేసిన స్వీట్లలో లడ్డూలు ముందున్నాయి. అయితే మొత్తం అమ్మకాల పరిమాణం పరంగా సోన్ పాప్డీ అగ్రస్థానంలో నిలిచింది.

పార్టీలు, స్నాక్స్ కొనుగోళ్లలోనూ పెరుగుదల

దీపావళి సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వేడుకలు నిర్వహించుకోవడం సాధారణం. దీంతో పార్టీ ఏర్పాట్లకు అవసరమైన వస్తువుల కొనుగోళ్లు కూడా పెరిగాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో గత ఏడాదితో పోలిస్తే పార్టీ ప్లానింగ్‌కు సంబంధించిన ఆర్డర్లు 162 శాతం పెరిగాయి. స్నాక్స్, మంచీస్ కొనుగోళ్లు 42 శాతం వృద్ధి చెందాయి. అంతేకాదు.. పండుగకు ముందు డైట్ కోక్ అత్యధికంగా ఆర్డర్ చేసిన నాన్‌గ్రోసరీ వస్తువుగా నిలిచింది. దీపావళి సంద ర్భంగా దుస్తులు, ఆభరణాలు, హెయిర్ యాక్సెసరీ స్, ఎలక్ట్రానిక్స్, కిచెన్ వస్తువుల కొనుగోళ్లు కూడా పెరిగాయి.

బంగారం, వెండి నాణేలకు కూడా భారీ డిమాండ్

దీపావళి సందర్భంగా ధన్‌తేరస్ రోజున బంగారం, వెండి కొనుగోలు చేయడం భారతీయుల సంప్రదాయం. ఈసారి ఆన్‌లైన్ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లోనూ విలువైన లోహాల కొనుగోళ్లు నమోదయ్యాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వెల్లడించిన వివరాల ప్రకారం.. నవంబర్ 6న అర్ధరాత్రి 12 గంటల 30 సెకన్లకు హైదరాబాద్ నుంచి తొలి బంగారు నాణెం ఆర్డర్ వచ్చింది. అది పూల డిజైన్‌తో ఉన్న 24 క్యారెట్ల బంగారు నాణెం కావడం విశేషం. ఆ తర్వాత కేవలం నాలుగు సెకన్ల వ్యవధిలో బెంగళూరు నుంచి తొలి వెండి నాణెం ఆర్డర్ వచ్చింది.

నిరుపేద కుటుంబానికి ఆపన్నహస్తం

అంత్యక్రియల నిర్వహణకు రూ.5 వేల ఆర్థిక సాయం

పీపుల్స్‌డైరీ-నల్లబెల్లి: మండలంలోని నాగరాజుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వ్యక్తి కోడేటి ప్రకాశం శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా ఆర్థిక స్థోమత లేక కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి, తన స్వగ్రామమైన గీసుకొండకు చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మినారాయణ దృష్టికి తీసుకెళ్లారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మానవత్వంతో స్పందించిన లక్ష్మినారాయణ రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ నగదును పంతులుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి, సహోపాధ్యాయుడు కూనమళ్ల రాజన్ బాబుతో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి గ్రామ నాయకులు ఎరుకల రఘునారెడ్డి, మద్ది మేడారం జాతర చైర్మన్ పబ్బు రాజేష్ గౌడ్, బైరి అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



టీజీపీఎస్సీ పూర్తిస్థాయి ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులను బోర్డులో నియమించినట్లు తెలిపారు.

మంగళవారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీజీపీ సీవీ ఆనంద్, భద్రతా సలహాదారు శివధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రూప్-1 నియామకాలతోపాటు యువ అధికారుల బాధ్యతలు, ప్రజలకు అందించాల్సిన సేవలపై సీఎం మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011లో గ్రూప్-1 నియామకాలు జరిగాయని, ఆ తర్వాత దాదాపు 13 ఏళ్లపాటు కొత్త నియామకాల ప్రక్రియ ముందుకు సాగలేదని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణలో నెలకొన్న గందరగోళం కారణంగా ఎంతోమంది అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.

563 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయగా. 562 మంది అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరారని సీఎం వెల్లడించారు. నియామక ప్రక్రియపై కొందరు ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టించి, ప్రభుత్వం చేయని తప్పులను ఆపాదిస్తూ ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ పరిణామాలతో అభ్యర్థులు ఆందోళనకు గురయ్యారని తెలిపారు. నియామకాలపై న్యాయస్థానాల్లో ప్రభుత్వం సమర్థంగా వాదనలు వినిపించిందని, సుప్రీంకోర్టు సైతం ప్రక్రియను సమర్థించిందని చెప్పారు.

డీఎస్పీలుగా బాధ్యతలు చేపట్టబోతున్న యువ అధికారులు తమ గత నేపథ్యాన్ని, ఈ స్థాయికి చేరుకోవడానికి పడిన కష్టాన్ని మర్చిపోవద్దని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం, ముఖ్యంగా పోలీసు అధికారి హోదా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించాలని అన్నారు. అధికారం ప్రజల సంక్షేమం కోసం వినియోగించినప్పుడే సమాజంలో గౌరవం లభిస్తుందని, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగిస్తే ఆ గౌరవం నిలవదని హితవు పలికారు.

ప్రజలు తమ సమస్యలతో పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారి ఫిర్యాదులను ఓపికగా వినాలని, బాధితుల పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకుని న్యాయం జరిగేలా కృషి చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణ భవిష్యత్తు యువ అధికారుల చేతుల్లోనే ఉందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శిక్షణ సమయంలో ప్రతిభ కనబరిచిన ట్రైనీ డీఎస్పీలకు సీఎం మెడల్స్ అందజేసి అభినందించారు.

కాలుష్యానికి కేరాఫ్ 'లోని' టౌన్...

(మొదటి పేజీ తరువాయి)

ఐక్యూ ఎయిర్ అనే స్విస్ మానిటరింగ్ సంస్థ చేపట్టిన అధ్యయనంలో ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన 20 నగరాల లిస్టులో ఈ పట్టణం చేరింది. లోని లో ఇలాంటి విషపూరితమైన గాలి కారణంగా స్థానిక ప్రజలు కేన్సర్, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. లోని పట్టణం ఇలా గ్యాస్ ఛాంబర్ లా మారడానికి అనేక కారణాలు ఉన్నాయి.

'లోని' పట్టణం చుట్టూ అనేక పరిశ్రమలు ఉన్నాయి. వీటి నుంచి వెలువడుతున్న విష వాయువులు అక్కడి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అలాగే ఈ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలు కూడా ఉన్నాయి. వీటినుంచి నుంచి వెలువడే వ్యర్థాలు కూడా గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. అలాగే కాలుష్యానికి మరో కారణంగా రోడ్లు సరిగా లేకపోవడం.

ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో గుంతల రోడ్లు కారణంగా వాయి కాలుష్యం పెరుగుతోంది. మరోవైపు ఢిల్లీ, గాజియాబాద్ ప్రాంతాలకు దగ్గరగా లోని పట్టణం ఉన్న కారణంగా ఇక్కడ ఇళ్లను నిర్మించుకోవాలని చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో నిర్మాణాలు సంవత్సరం పొడవునా సాగుతున్నాయి. దాంతో నిర్మాణ రంగం నుంచి వచ్చే వ్యర్థాల కారణంగా కాలుష్యం పెరుగుతున్నట్లు స్పష్టం అవుతోంది. వీటితోపాటు అధిక జనాభా, భగ్ పట్ లోని ఇటుక బట్టీలు కూడా కారణం అని సమాచారం అందుతోంది.

మెట్రోకు కొత్త దోస్తు...

(మొదటి పేజీ తరువాయి)

రాయాలని హెచ్ఎంఆర్ఎల్ నిర్ణయించింది.

ఐటీ కారిడార్‌ను కేంద్రంగా చేసుకుని తొలి దశలో మూడు జోన్లలో పీఆర్‌టీఎస్ మార్గాలను అభివృద్ధి చేయాలని అధ్యయన సంస్థ ప్రతిపాదించింది. మొత్తం 34.46 కిలోమీటర్ల మేర నెట్‌వర్క్‌ను పరిశీలించింది. ఇందులో కూకట్‌పల్లి నుంచి రాయదుర్గం వరకు 7.62 కిలోమీటర్లు, రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి హైటెక్‌సిటీ మెట్రో స్టేషన్, నాలెడ్జ్ సిటీ వరకు 12.83 కిలోమీటర్లు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిధిలో మరో 14.01 కిలోమీటర్ల మార్గాలు ఉన్నాయి. ఈ మూడు జోన్లలో పది పీఆర్‌టీఎస్ టెర్మినల్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కేపీహెచ్‌బీ, హైటెక్‌సిటీ, దుర్గం చెరువు, రాయదుర్గం మెట్రో స్టేషన్లతోపాటు హైటెక్‌సిటీ ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద పాడ్ కార్ల స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్తులో మెట్రో విస్తరణను దృష్టిలో పెట్టుకుని నానక్‌రాంగూడ, విప్రో సర్కిల్, బయోడైవర్సిటీ, ఇందిరానగర్, రాడిస్సన్ జంక్షన్, అమెరికా కాన్సులేట్ మెట్రో స్టేషన్ ప్రాంతాలను కూడా ప్రతిపాదనల్లో చేర్చారు.

మరోవైపు సచివాలయం, ఎన్టీఆర్ మార్గ్, ఖైరతాబాద్, లక్డీకాపూల్ ప్రాంతాలను కలుపుతూ రెండో నెట్‌వర్క్‌ను కూడా అధ్యయనం చేస్తున్నారు. ఇక్బాల్ మినార్ జంక్షన్, అసెంబ్లీ మెట్రో స్టేషన్, సికింద్రాబాద్ వెస్ట్, బేగంపేట మెట్రో స్టేషన్లు, సంజీవయ్య పార్కు జేమ్స్ స్ట్రీట్ ఎంఎంటీఎస్ స్టేషన్ పరిసరాలను ఇందులో పరిశీలించారు. సుమారు 20 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన ఈ ప్రాంతంలో మెట్రో, ఎంఎంటీఎస్ స్టేషన్ల నుంచి కార్యాలయాలు, నివాస సముదాయాలు, వాణిజ్య కేంద్రాలకు ప్రయాణికులు సులభంగా చేరుకునేలా చివరి మైలు అనుసంధానాన్ని మెరుగుపరచడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.

అడవిలో అరుదైన దృశ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో పెద్దపులి ఎలుగుబంటిని వెంటాడింది. రెండు వన్యప్రాణుల కదలికలతో సఫారీ వాహనాల్లో ఉన్న పర్యాటకులు ఆసక్తిగా ఆ దృశ్యాలను తిలకించారు. పెద్దపులి వెంటపడుతున్న సమయంలో ఎలుగుబంటి అరుస్తూ పరుగులు తీయడం.. పులి గర్జనలతో అడవి మార్మోగడం పర్యాటకులను మరింత ఉత్కంఠకు గురిచేసింది.

సాధారణంగా వేర్వేరుగా కనిపించే ఈ రెండు వన్యప్రాణులు ఒకే చోట ఇలా ఎదురుపడటంతో పర్యాటకులకు అరుదైన అనుభవం ఎదురైంది. ఈ ఆసక్తికర దృశ్యాలను కొందరు పర్యాటకులు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. పెద్దపులి ఎలుగుబంటిని వెంటాడుతున్న దృశ్యాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. సాధారణ సఫారీ ప్రయాణం కాస్తా... జీవితంలో మరిచిపోలేని అనుభవంగా మారింది.

లోన్ యాప్ వేధింపులు..

హైదరాబాద్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య..!



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ఆన్‌లైన్ లోన్ యాప్‌ల వేధింపులు తీవ్రతమవుతున్నాయి. ఇప్పటికే ఈ యాప్‌లో లోన్స్ తీసుకున్న వారు బలవుతున్నారు. తాజాగా పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్‌లైన్ లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులకు గురై ఒక పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. నివేదికల ప్రకారం, మృతుడు శ్రీను (32) సుమారు నాలుగు నెలల క్రితం ఒక లోన్ యాప్ నుండి రూ. 40,000 అప్పు తీసుకున్నాడు. అయితే, ఆ మొత్తాన్ని సకాలంలో తిరిగి చెల్లించడంలో విఫలమవడంతో అతను లోన్ యాప్ నిర్వాహకుల నుండి పదేపదే వేధింపులను ఎదుర్కొన్నాడు. ఆపరేటర్లు అతని భార్య మార్ఫింగ్ చేసిన లేదా అశ్లీల ఫోటోలను అతని కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు పంపిస్తామంటూ బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వారు ప్రతి గంటకు అతనికి పదేపదే ఫోన్ కాల్స్ చేస్తూ, నిరంతర మానసిక వేధింపులకు గురిచేశారు. అయితే లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులను భరించలేక శ్రీను తన నివాసంలో ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే శ్రీను కొండాపూర్ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం.

పీపుల్స్‌డైరీ
వరంగల్
బుధవారం, 11 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 231

భూపాలపల్లిని కరువు జిల్లాగా ప్రకటించాలి: సిపిఐ డిమాండ్

- రైతాంగాన్ని ఆదుకునేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలి
- ఎకరా వరి పంటకు రూ.30 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి
- సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా



భూపాలపల్లి నవంబర్ 10 పీపుల్స్ డైరీ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకటించి, కరువు ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్ చేసింది. సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఫైండ్ల శాంతి కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడాల సమ్మిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుంటి చంద్రమౌళి లు మాట్లాడుతూ.. జిల్లాలోని 12 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నప్పటికీ కేవలం ఐదు మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడం అన్యాయమన్నారు. ఇటీవల గుర్రంపేట ప్రాంతంలో పర్యటించగా సుమారు 250 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించామన్నారు. వరి పంట సాగుచేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు, వాణిజ్య పంటలు సాగుచేసిన రైతులకు రూ.50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సూచనల మేరకు వరి సాగు చేయకుండా ఉన్న రైతులకు ఎకరాకు రూ.10 వేల పరిహారం అందించాలన్నారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల సమ్మిరెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, పంటలు ఎండిపోయి రైతులు అప్పుల ఊబిలో చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని ఐదు మండలాలకే పరిమితం కాకుండా మిగిలిన అన్ని మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి పరిహారం అందించాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుదుల వెంకటేష్, క్యాతరాజ్ సతీష్, అన్నారపు రాజేందర్, జిల్లా సమితి సభ్యులు పెంట రవి, రాజయ్య, ఎండి నబి,నూకల చంద్రమౌళి,వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, తాళ్ల పోషం, గోలి లావణ్య, ఎండి యాకుబ్ పాషా, ఎండి కాజా సిపిఐ నాయకులు ఎండి జాఫర్, పొనగంటి లావణ్య, పక్కల సమ్మయ్య, అంబాల లక్ష్మయ్, కొమ్మెర రమేష్ చారి హజమత్,పెద్దమాముల సంధ్య, ఇటుకల శ్రీలత, పల్లెల రజిత, గడ్డం సరూప, మార్క రాజన్న, కొండపర్తి తిరుపతి,నక్క సారయ్య, అఫ్జల్ పాషా, మట్టి కృష్ణ, మల్లయ్య, పాండవుల రాజేశ్వరి, కట్టకోళ్ల భారతి తదితరులు పెద్ద ఎత్తున సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రైతులకు నీళ్లు ఇవ్వరు..కరువు మండలాలుగా ప్రకటించరు

- కరువు మండలాల ప్రకటనలో పూర్తి వివక్ష చూపించారు...
- గణపురం, చలివాగు చెరువులను పూర్తిస్థాయిలో నింపి రైతులకు సాగునీరు అందించాలి..
- రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ, ప్రతిపక్ష గొంతును నొక్కడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం..
- రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం..
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



భూపాలపల్లి నవంబర్ 10 పీపుల్స్ డైరీ :భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని,ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వస్తే పోలీసులను అడ్డుపెట్టి సభకు రాకుండా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రాహుల్ గాంధీ నల్ల టీషర్టు ధరించి పార్లమెంట్‌కు వెళ్లవచ్చు.. కానీ రాష్ట్రంలో ప్రతిపక్షానికి ఆ హక్కు లేదా? అని ప్రశ్నించారు. కేంద్రంలోని ప్రతిపక్ష పార్టీకి ఒక న్యాయం, రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీకి మరో న్యాయమా..? అని నిలదీశారు. అసెంబ్లీ సమావేశాలను ఏకపక్షంగా నిర్వహిస్తూ ప్రతిపక్ష గొంతును నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.

రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులకు ప్రకృతి కారణమైనప్పటికీ, ప్రభుత్వ నిర్ణయాలు రైతుల కష్టాలను మరింత పెంచుతున్నాయని విమర్శించారు. రైతులకు సాగునీరు అందించడంలో, విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రస్తుత శాసన సభ సభ్యుడిని నాగారం గ్రామంలో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు నీరు కావాలని కోరితే కేసులు పెడతామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పంటలు పండించుకోవాలనుకునే రైతులను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం వారిని భయభ్రాంతులకు గురిచేయడం బాధాకరమన్నారు. భూపాలపల్లి జిల్లాలో కరువు మండలాల ప్రకటనలో ప్రభుత్వం అనుసరించిన విధానంపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతమైన పలిమెల, మహాముత్తారం, మహాదేవపూర్, కాటారం వంటి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రభుత్వం భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న గణపురం, మొగుళ్ళపల్లి, రేగొండ, చిట్యాల, టేకుమట్ల వంటి మండలాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదని ప్రశ్నించారు. చిన్న మండలమని గోరికొత్తపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన ప్రభుత్వం, మిగిలిన మండలాల రైతుల కష్టాలను ఎందుకు గుర్తించడం లేదని నిలదీశారు.కరువు మండలంగా ప్రకటించడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని డిమాండ్ చేశారు. గతంలో ఈ ప్రాంతంలో కరువు పరిస్థితులు ఏర్పడకుండా, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించామని గుర్తు చేశారు.రామప్ప నుంచి గ్రావిటీ కెనాల్ ద్వారా గణపురం, భీంగణపురం,చలివాగు ప్రాంతాలకు నీరు అందితే దాదాపు 10 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం రామప్పలో నీరు ఉన్నప్పటికీ గణపురం చెరువును పూర్తిస్థాయిలో నింపడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో గణపురం చెరువును పూర్తిస్థాయిలో నింపి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, అవసరమైతే రెండో పంటకు కూడా సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. చలివాగు ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు అందించడం లేదని, ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్న ప్రభుత్వం స్థానిక రైతుల ప్రయోజనాలను విస్మరిస్తోందని విమర్శించారు.దేవాదుల పథకం మోటార్లను తరచూ ఆన్, ఆఫ్ చేయడం వల్ల పైప్‌లైన్‌లకు లీకేజీలు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దేవాదుల పథకం మోటార్లు నిరంతరాయంగా పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిర్వహణ పనులు చేపట్టి నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. దేవాదుల పథకం పూర్తిస్థాయిలో పనిచేస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాలో కరువు పరిస్థితులను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించడంలో విఫలమవడంతో పాటు కరువు మండలాల ప్రకటనలోనూ నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.

రైతులకు నీళ్లు ఇవ్వరు.. కరువు మండలాలుగా ప్రకటించరు.. మరి రైతులు తమ కష్టాలను ఎవరికి చెప్పుకోవాలి...? అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గనపురం, సలివాగు చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చిందని, జాబ్ క్యాలెండర్, ఉద్యోగ నియామకాలపై గొప్పగా ప్రకటించిందని గండ్ర గుర్తు చేశారు.కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నిరుద్యోగ యువతను మభ్యపెట్టేందుకు కొత్త కొత్త ప్రకటనలు చేస్తూ ఎన్నికల రాజకీయాలకు ఉపయోగించుకోవాలని చూస్తోందని విమర్శించారు.రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ సకాలంలో చెల్లించకపోవ డం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు రావాల్సిన డబ్బులు అందకపోవడంతో పిల్లల వివాహాలు, వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలను తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు నిరుద్యోగులకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్ష నాయకులను అరెస్టులు, ముందస్తు నిర్బంధాలతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని, మరి తెలంగాణలో ప్రతిపక్ష నాయకులపై జరుగుతున్న నిర్బంధాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం తన విధానాలను మార్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్య సమాజంకై ప్రకృతి వ్యవసాయం అనుసరించాలి

- ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలి...
- కావటి రామారావు గార్ల మండల వ్యవసాయ అధికారి...



మహబూబాబాద్-నవంబర్ 10(పీపుల్స్ డైరీ) : మానవ మనుగడ సాగాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం సాగు చేయాల్సిన అవసరం ఉందని గార్ల మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు. మండల పరిధి చేరిపురం రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయనాలు లేని పంటలు సాగు వల్ల పర్యావరణ రక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం సొంతమవుతుందన్నారు.ప్రకృతి వ్యవసాయం సాగు వలన రసాయన ఖర్చులు తగ్గి నేల ఆరోగ్యం మెరుగుపడి రైతులకు మంచి ఆర్థిక లాభాలు కలుగుతాయని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ విధానంలో నేలలో తేమా నిలిచి ఉండి శక్తి పెరిగి తక్కువ నీటితోనే పంటలు సమృద్ధిగా పండుతాయి అన్నారు.ప్రకృతిలో లభించే సహజసిద్ధమైన ఎరువులతో పంటలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడును సాధించవచ్చు అన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించి తమ పంటకు తామే ధర నిర్ణయం స్థాయికి ఎదగాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయం వలన భూసారం మెరుగవుతుందని, పర్యావరణం కాపాడబడుతుందని, ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని తెలిపారు.రైతులు విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్ని,జీవామృతం,ఘ న జీవామృతం,నీమాస్త్రం దశపర్ణి కషాయ పదార్థాలు వాడి నేలను పర్యావరణంను సంరక్షించాలని కోరారు.దీర్ఘకాలిక లాభాలు, స్థిరమైన దిగుబడులు, పర్యావరణ సంరక్షణ కోసం రైతులు సుస్థిరమైన సాగు పద్ధతులు అవలంబించాలన్నారు.సాగుభూమి సంరక్షణ కేవలం పర్యావరణానికే కాదు రేపటి తరాల ఆహార భద్రతకు,రైతు ఆర్థిక ఎదుగుదలకు అత్యంత కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ భారతి, ఏఈఓ రాజ్యలక్ష్మి, ఇరిగేషన్ ఏఈ భరత్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రేగొండలో రిపోర్టర్ కు అవమానం

పెట్టింది తినాలి.ఏది ఇస్తే అది తాగాలి..రేగొండలో ఒక నాయకుడు ఆఫర్

టైం లేకుంటే వెళ్ళిపో..అవమాన కర మాటలు..

రేగొండ నవంబర్ 10 పీపుల్స్ డైరీ : రేగొండ మండల కేంద్రంలో సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..బారి కేక్ కట్ చేసి మహా అన్నప్రసాదం చేశారు.ఆయా గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులను మర్యాద పూర్వంగా పలకరించారు.అనంతరం కేక్ కట్ చేసి మహా అన్నదానం చేశారు..మహా దానం జరుగుతున్న ఎమ్మెల్యే గండ్ర జన్మ దిన వేడుకలు జరుగుతున్న ఏ ఒక్క నాయకుడికి జర్నలిస్టు లు కనపడలేదు ..ఐన రిపోర్టర్స్ జరుగుతున్న ప్రోగ్రామ్ కవర్ చేశారు.చివరికి జన్మదిన వేడుకలు పూర్తి చేసుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అప్పుడు కూడా నాయకులకు జర్నలిస్టులు గుర్తుకు రాలేదు.చివరికి రిపోర్టర్స్ తమ ప్లేట్లు తనే వెతుక్కుని తిన్నారు. కానీ వచ్చిన చిక్కు ఇక్కడే ఎమ్మెల్యే గండ్ర జన్మ దిన వేడుకలు జరిపిన వేడుకల్లో నాయకుడు రిపోర్టలను ఉద్దేశించి మాట్లాడిన మాటలు నేను రెండు మేక పోతులను కోసి,మీకు కవలేసిన మందు ఇస్తా ..నేను పెట్టింది తినాలి నేను పోసింది తాగాలి అని అవమాన పరిచారు..అంటే సమాజంలో రిపోర్టర్లు ఆ వెక్తికి ఎలా కనిపిస్తున్నారు..మందుకు మటన్ కు లొంగి పోవాలా ఒక్కో రిపోర్టర్ తన సమస్యలో ఆడ్స్,పేపర్ బిల్లులు చెల్లించాలని చాలా ఆరాట పడుతున్నాడు..ఇల ఓ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు పిలిచి అవమాన పరచడం సిగ్గు చేటు..

తండ్రీకూతుళ్ల పార్థివ దేహాలకు నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట . హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) నవంబర్ 10 : ప్రధాన రహదారిపై హుస్నాబాద్ మండలం పందిళ్ల శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పైడిపల్లి శ్రీకాంత్ (33), ఆయన కుమార్తె మహాన్వి (9) పార్థివ దేహాలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులర్పించారు. ఒకే కుటుంబానికి చెందిన తండ్రీకూతుళ్లు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

ఈనాడు సీనియర్ జర్నలిస్టులు తల్లి పార్థివ దేహానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు



హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) నవంబర్ 10 : ఈనాడు సీనియర్ జర్నలిస్టులు కొండ లక్ష్మణ్, కొండ రవీందర్‌ల తల్లి కొండ లక్ష్మి మృతి తో హుస్నాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లిన మంత్రి పొన్నం ప్రభాకర్ కొండ లక్ష్మి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొండ లక్ష్మణ్, కొండ రవీందర్‌లను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

కారేపల్లి నూతన ఎస్సై వి. రమేష్‌కు ఘన సన్మానం

మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు



సింగరేణి (కారేపల్లి), నవంబర్ 10 (పీపుల్స్ డైరీ): కారేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వి. రమేష్‌ను సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై వి. రమేష్‌కు పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజ్య తండా సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు, అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, బోటి తండా సర్పంచ్ బాదావత్ మంగు, గాదెపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్ రెడ్డి, సట్టు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
బుధవారం, 11 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 231

గోదావరి తల్లి కన్నీటి గోస

400 కి.మీ మహా సైకిల్ యాత్ర విజయవంతం -చేసిన బొడ్డు రవీందర్ కు ఘన సన్మానం



వీణవంక నవంబర్ 11(పీపుల్స్ డైరీ) : మేడిగడ్డ నుండి కొండపోచమ్మ సాగర్ వరకు 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర చేసిన తెలంగాణ ఉద్యమకారుడు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొడ్డు రవీందర్ ను హిమ్మత్ నగర్ గ్రామంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి రైతుల పక్షాన ఆయనకు పూలమాలవేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో హిమ్మత్ నగర్ వార్డు సభ్యులు కర్నకంటి నవ్య - భాస్కర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గెల్లు రమేష్,నాయకులు ఆకుతోట ఉమ్మయ్య బోంతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. కెసిఆర్ మీద కక్షతో కాళేశ్వరం నీళ్ళు లిఫ్ట్ చేయకుండా ఆంధ్రకు కిందికి వదిలేయడం దారుణమని, ఇది కాలం తెచ్చిన కరువు కాదు . కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అని చెప్పక తప్పదు అని వారు అన్నారు.ఈ ప్రభుత్వం రైతాంగానికి అన్యాయం చేస్తుందని ఇకనైనా రైతులకు వెంటనే కాళేశ్వరం నీళ్ళను లిఫ్ట్ చేసి రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఢిల్లీ సాహిత్య సదస్సుకు "ముక్కెర"కు ఆహ్వానం



హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) నవంబర్ 10 : బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో ఈ నెల 15న నిర్వహించనున్న 28వ జాతీయ సదస్సుకు ప్రముఖ కవి, రచయిత, జనజాగృతి వ్యవస్థాపకులు ముక్కెర సంపత్ కుమార్ ను గౌరవ అతిథిగా పాల్గొనాలని అంతర్జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ ప్రత్యేక ఆహ్వానం అందించారుఢిల్లీలోని కరోల్ బాగ్ లో జరగనున్న ఈ సదస్సులో ఫూలే, అంబేద్కర్ సిద్ధాంతాల ప్రాతిపదికన దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న బహుజన సాహిత్య అకాడమీ ఈ జాతీయ మహాసభలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు.సాహిత్యం, సామాజిక చైతన్యం, బహుజన ఉద్యమాల అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ జాతీయ సదస్సుకు తెలంగాణ నుంచి ముక్కెర సంపత్ కుమార్‌కు ఆహ్వానం అందడం పట్ల పలువురు సాహితీవేత్తలు, కవులు, రచయితలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

అందచేసిన మాజీ సర్పంచ్ పోతుల నరసయ్య



వీణవంక అక్టోబర్ 29(పీపుల్స్ డైరీ) : మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్టుకోజుల సూరమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసి మృతిరాలి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి మృతిరాలి కుమారుడు కట్టుకోజుల ప్రకాష్ ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అలాగే మృతిరాలి దహన సంస్కారల ఖర్చుల కింద మృతిరాలి కుమారునికి 2000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏలుబాక సదయ్య ఖట్కోజుల సంపత్ కట్కోజుల సతీష్ పోతుల తిరుపతి మందల అనిల్ పైడిమల్ల శ్రీనివాస్ పరిపూర్ణ చారి శ్రీమంతుల రమేష్ పలువురు గ్రామస్తులు పాలుగోన్నారు.

అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతిని దర్శించుకున్న బుర్ర శ్రీనివాస్ గౌడ్

స్వామివారి ఆశీస్సులు తీసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్



హుస్నాబాద్. టౌన్: (పీపుల్స్ డైరీ) నవంబర్ 10 :ఉమ్మడి మహబూబ్ నగర్,నారాయణపేట జిల్లాలోని ఉట్కూరు మండలం బిజ్జూర్ గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అంబాత్రయ క్షేత్రాన్ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ దర్శించుకున్నారు. అనంతరం క్షేత్రంలో కొలువుదీరిన మహా చండీ, సరస్వతి, మహాలక్ష్మి అమ్మవార్లను దర్శించుకుని, ఆశీర్వాదం పొందారు. క్షేత్ర పీఠాధిపతి ఆదిత్య పరబ్రహ్మ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని కోరుతూ ఈ రోజు అంబాత్రయ క్షేత్రాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు.ఆయన వెంట సీనియర్ జర్నలిస్టులు ప్రజా దర్బార్ రిపోర్టర్ లావుడ్య దేవేందర్ నాయక్, దామోదర్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ గౌడ్, సీనియర్ నాయకులు రామన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల మంజూరు

- **హుస్నాబాద్ తిరుమల గార్డెన్స్ వద్ద ముఖ్య నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) నవంబర్ 10 : సుదీర్ఘకాలంగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం శుభవార్త చెప్పింది.ఏడు రకాల పెన్షన్లకు సంబంధించి 6,313 దరఖాస్తులు రాగా, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం 5,230 పెన్షన్లు మంజూరు అయ్యాయి..

నియోజకవర్గంలో మండలాల వారీగా మంజూరైన పెన్షన్లు

అక్కన్నపేట మండలం - 611 హుస్నాబాద్ మండలం - 367హుస్నాబాద్ మున్సిపాలిటీ - 322 కోహెడ మండలం - 764 చిగురుమామిడి మండలం - 653 సైదాపూర్ మండలం - 811 భీమదేవరపల్లి మండలం - 920 ఎల్కతుర్తి మండలం - 782 మొత్తం 6,313 ఆన్‌లైన్ దరఖాస్తులు రాగా, ఎంపీడీఓల పరిశీలన అనంతరం 5,230 పెన్షన్లు మంజూరు అయ్యాయి. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, నేత కార్మికులు, వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హులకు ఏడు రకాల పెన్షన్ల మంజూరు చేయడం



జరిగింది వృద్ధాప్య పెన్షన్లపై కూడా త్వరలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. నవంబర్ 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటింటి కుటుంబ బీమా పథకం ప్రారంభం అవుతుంది త్వరలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేయడం జరుగుతుంది ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అర్హులైన పేదలకు ప్రాధాన్యత.. ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగింది నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రతి నెలా సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేస్తాం త్వరలో హుస్నాబాద్‌లో విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరుగుతుంది. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు వద్ద గ్లాస్ బ్రిడ్జి, పర్యాటక అభివృద్ధి పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం

అక్కన్నపేట ఫోర్ లేన్ రోడ్డు పనులకు త్వరలో శంకుస్థాపన

ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు భూసేకరణ, మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టి పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తాం హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇప్పటికే సుమారు 300 మంది విద్యార్థులకు అడ్మిషన్లు.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక హాస్టల్ వసతి, రెండు బస్సుల ఏర్పాటు చేయడం జరుగుతుంది హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు.. యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామానికి రూ.లక్ష, పెద్ద గ్రామాలకు రూ.2 లక్షల చొప్పున కేటాయింపు చేయడం జరుగుతుంది వాకింగ్ ట్రాక్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడలకు అవసరమైన పరికరాల ఏర్పాటు చేస్తాం నవంబర్ 16 నుంచి అలింకో శిబిరాలు.. దివ్యాంగులు, వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రజలకు ఉపయోగపడే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాన్ని హుస్నాబాద్ నియోజకవర్గంలో వేగంగా అమలు చేస్తాం

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

- **ధాన్యం కొనుగోలు ప్రారంభించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం!**
- **ప్రారంభోత్సవాల హడావుడి కాదు..**
- **ముందుగా మిల్లుల కేటాయింపు, గన్ని బస్తాల పంపిణీ చేసి కొనుగోళ్లు ప్రారంభించాలి!**
- **సకాలంలో డబ్బులు చెల్లించాలి**

సైదాపూర్ నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : బి ఆర్ ఎస్ సైదాపూర్ మండల అధ్యక్షులు చెల్మల రాజేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్ మాజీ మండల అధ్యక్షులు సోమరాపు రాజయ్య మాజీ జడ్పీటీసీ బిళ్ళ వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్ రెడ్డి బి ఆర్ ఎస్ మండల సర్పంచుల బృందం డిమాండ్. సైదాపూర్ మండలంలో ఈ వానాకాలం వరి సాగు చేసిన రైతులు మొదటి నుంచి చివరి వరకు అనేక కష్టనష్టాలను ఎదుర్కొని పంటను చేతికి తెచ్చుకున్నారు. ఒకవైపు సరైన విద్యుత్ సరఫరా లేక, మరోవైపు ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతూ, కంటికి రెప్పలా పంటను కాపాడుకుంటూ రైతులు ధాన్యాన్ని పండించారు. తీరా పంట చేతికి వచ్చిన తర్వాత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించకపోవడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

విద్యుత్ సమస్యలతో రైతులకు తీరని నష్టం

పంట సాగు ప్రారంభమైనప్పటి నుంచి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో ప్రభుత్వం విఫలమైంది. కనీసం ఆరు గంటలపాటు కూడా నాణ్యమైన విద్యుత్ అందని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, స్టార్టర్లు కాలిపోవడం, పంటలకు సకాలంలో నీరందకపోవడం వంటి సమస్యలను రైతులు ఎదుర్కొన్నారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి రైతులు పంటను కాపాడుకున్నారు.

యూరియా కోసం రైతులకు అగ్నిపరీక్ష!

యూరియా బస్తాల పంపిణీలో ప్రభుత్వం అనుసరించిన విధానాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశాయి. మొదట ఎకరానికి ఒక బస్తా మాత్రమే ఇస్తామని చెప్పి పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డులతో ఎరువుల దుకాణాల వద్ద రైతులను పడిగాపులు కాయించారు. ఆ తర్వాత ఒక యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని సూచించారు. మరికొద్ది రోజులకు రాష్ట్ర ప్రభుత్వ యాప్ పనిచేయదని, కేంద్ర ప్రభుత్వ యాప్ ద్వారానే యూరియా



పంపిణీ జరుగుతుందని చెప్పడంతో రైతులు మళ్లీ కొత్త యాప్ కోసం సెల్‌ఫోన్లు పట్టుకొని తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇన్ని కష్టాలు పడి పండించిన ధాన్యం కొనుగోలు చేయడానికి ఎందుకింత నిర్లక్ష్యం?

సెప్టెంబర్ చివరి వారంలో లేదా అక్టోబర్ మొదటి వారంలోనే ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన సన్నాహక సమావేశాలు, మిల్లుల కేటాయింపు, గన్నీ బ్యాగుల (బర్దన్) పంపిణీ వంటి ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంది. కానీ నవంబర్ రెండో వారం వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఈ ప్రక్రియలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం.కొన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ మిల్లుల కేటాయింపు జరగకపోవడంతో ఒక్క బస్తా ధాన్యం కూడా కొనుగోలు చేయని పరిస్థితి నెలకొంది. గత వానాకాలంలో ఇదే సమయానికి సుమారు 30 నుంచి 50 శాతం వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యేవి. కానీ ఈసారి ఇప్పటివరకు ఒక్క క్వింటాల్ ధాన్యం కూడా కొనుగోలు చేయని పరిస్థితి రైతులను కలవరపెడుతోంది.

ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుంటున్న దళారులు!

ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో దళారులు గ్రామాల్లోకి వచ్చి రైతుల వద్ద నుంచి దొడ్డు రకం ధాన్యాన్ని క్వింటాలుకు రూ.2,350 చొప్పున నగదు చెల్లిస్తామంటూ కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ కొనుగోళ్లలో రైతులకు పూర్తి స్థాయిలో డబ్బులు అందుతాయనే నమ్మకం లేదు. కొందరు రైతులను మోసం చేసే ప్రమాదం కూడా ఉంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సకాలంలో పనిచేస్తే రైతులు దళారుల చేతుల్లో మోసపోయే పరిస్థితి ఎందుకు వస్తుంది? రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది?

వానాకాలం పంట కొనరు.. యాసంగి పంట వేయొద్దంటారు! ఇదెక్కడి రైతు వ్యతిరేక విధానం?

ఒకవైపు ఎలినినో ప్రభావం పేరుతో యాసంగిలో వరి సాగు చేయవద్దని వ్యవసాయ శాఖ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. మరోవైపు రైతులు ఇప్పటికే పండించిన వానాకాలం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. మరి రైతులు ఏ పంట పండించాలి? పండించిన పంటను అమ్ముకోవడానికి ఎక్కడికి వెళ్లాలి? రైతుల భవిష్యత్తుకు ప్రభుత్వం ఇచ్చే భరోసా ఏమిటి?

ప్రభుత్వానికి మా డిమాండ్లు:

సైదాపూర్ మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి. కొనుగోలు కేంద్రాలకు తక్షణమే మిల్లులను కేటాయించాలి. అవసరమైన గన్నీ బ్యాగులను (బర్దన్) వెంటనే పంపిణీ చేయాలి.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధులతో సన్నాహక సమావేశాలు నిర్వహించాలి. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను ఎలాంటి జాప్యం లేకుండా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి. రైతులను మోసం చేస్తున్న దళారులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఎరువుల లభ్యతను ముందుగానే నిర్ధారించాలి.ప్రారంభోత్సవాల కోసం హడావుడి చేయడం కాదు.. రైతుల ధాన్యం కొనుగోలు చేయడానికి కార్యాచరణ చూపించాలి. మిల్లుల కేటాయింపు లేకుండా, గన్నీ బ్యాగుల పంపిణీ లేకుండా, కొనుగోళ్లకు సరైన ఏర్పాట్లు చేయకుండా కేవలం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాల పేరుతో గ్రామాలకు రావడం వల్ల రైతులకు ఒరిగేదేమీ లేదు. ప్రారంభోత్సవం చేసిన వెంటనే కొనుగోలు ప్రక్రియ కూడా ప్రారంభం కావాలి. రైతు పండించిన పంటను కొనుగోలు చేయలేని ప్రభుత్వం, రైతుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కును కోల్పోతుంది. 'జై జవాన్ -- జై కిసాన్' అనే నినాదానికి విరుద్ధంగా రైతులను ఇబ్బందులకు గురిచేసే విధానాలను ప్రభుత్వం వెంటనే విడనాడాలి.ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత మంత్రి గారు, ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని, రైతులకు న్యాయం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ సైదాపూర్ మండల అధ్యక్షులు చెల్మల రాజేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల సర్పంచుల బృందం చాడ అఖిల -- ప్రకాష్ రెడ్డి, మచమల్ల శ్రీకాంత్, తొంట రజినీకాంత్, మెడవేని గోపాల్, మోలుగురి చిరంజీవి పోల్సాని రవీందర్ రావు డిమాండ్ చేశారు.

రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

- **కొత్తపల్లి - హుస్నాబాద్ మధ్య కొనసాగుతున్న నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్**
- **రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకొని పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి**

హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) నవంబర్ 10 : కొత్తపల్లి - హుస్నాబాద్ మధ్య కొనసాగుతున్న నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారి నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు జరుగుతున్న తీరును, కల్వర్టుల నిర్మాణం, రహదారి విస్తరణ తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. రహదారి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతం చేయాలని అధికారులను,



కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు. ఇప్పటికే కల్వర్టుల నిర్మాణ పనులను పూర్తి చేసి, ఒకవైపు రహదారి నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో ఆ మార్గాన్ని వీలైనంత త్వరగా వాహనదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. తద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తగ్గించడంతో పాటు, రెండో వైపు రహదారి నిర్మాణ పనులను మరింత ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ప్రతిరోజూ పనులకు నిర్దిష్ట లక్ష్యాలను (డైలీ టార్గెట్స్) నిర్దేశించుకొని ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని మంత్రి సూచిం చారు. పనుల పురోగతిని రోజువారీగా సమీక్షిస్తూ, అవసరమైన యంత్రాలు, సిబ్బంది, నిర్మాణ సామగ్రిని అందుబాటు లో ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలకు, వాహనదారులకు ప్రయాణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా తగిన ట్రాఫిక్ నియ ంత్రణ చర్యలు చేపట్టాలని, నిర్మాణ పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.నాలుగు లైన్ల రహదారి అందుబాటులోకి వస్తే ఈ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గి, ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కలుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

కోతుల దాడుల్లో పంట నష్టం..లబోదిబోమంటున్నా రైతన్న

- లక్షల పెట్టుబడి నీటిపాలు...
- రైతును ఆదుకోవాలి...
- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్...



మహబూబాబాద్-నవంబర్ 10(పీపుల్స్ డైలీ) : గార్ల మండల పరిధి ముల్కనూరు గ్రామంలో కోతుల బెడదతో రైతులు లబోదిబోమంటున్నారు.గ్రామానికి చెందిన రైతు గుండ్లపెల్లి వీరన్న ఎకరం మిరప తోట,ఎకరం పత్తి పంట సాగు చేశాడు.ఈ రెండు పంటల కోసం వడ్డీలకు తెచ్చి సుమారు రెండున్నర లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాడు.తీరా పంట చేతికొచ్చే సమయానికి కోతులు దాడి చేసి పంటను పూర్తిగా ధ్వంసం చేశాయి.మిరప కాయలను తెంపి పడేస్తున్నాయి,పత్తి చేనును కూడా నాశనం చేస్తున్నాయి.దీంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాదేమోనని రైతు వీరన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.తనలా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.కోతుల వల్ల పంటలు మాత్రమే కాదు,ఇండ్లలో కూడా ఉండలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇంట్లో వంట సామాన్లు, బియ్యం, కూరగాయలు కూడా ఎత్తుకెళ్తున్నాయని వాపోతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాను రాను వ్యవసాయం చేసే పరిస్థితే ఉండదని, పంటలు వేసే రైతే ఉండడని, చివరకు గ్రామాలు వదిలి వలస వెళ్లి పట్టణాల్లో పని చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా కోతులను వెంటనే అడవిలోకి తరలించి, నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని వ్యవ సాయ కార్మిక సంఘం ప్రభు త్వాన్ని డిమాండ్ చేసింది. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నష్టపోయిన మిర్చి, పత్తి పంటను పరిశీ లించి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డిపాటి రాజా రావు,మండల కమిటీ సభ్యులు బొబ్బ ఉపేందర్ రెడ్డి,గుండేటి వీరభద్రం, గిరిజన సంఘం నాయకులు కవి బాబు, రైతు సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై సమరశంఖం పూరించనున్న అఖిల భారత కిసాన్ సభ మహాసభలు

- నవంబర్ 15న నల్గొండలో భారీ రైతు బహిరంగ సభ -- రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి: భూక్య వీరభద్రం



సింగరేణి (కారేపల్లి), నవంబర్ 10 (పీపుల్స్ డైలీ): నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం వైరా డివిజన్ సహాయ కార్యదర్శి భూక్య వీరభద్రం పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా నవంబర్ 15న నల్గొండలో నిర్వహించనున్న భారీ రైతు బహిరంగ సభకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.రైతు బహిరంగ సభ సన్నాహక విస్తృత సమావేశం ఎం.డి. ఇస్మాయిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్య వీరభద్రం మాట్లాడుతూ.. 40 సంవత్సరాల తర్వాత తెలంగాణలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై చర్చించి, భవిష్యత్తు రైతాంగ పోరాటాలకు దిశానిర్దేశం చేసే వేదికగా ఈ మహాసభలు నిలవనున్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కరువు, వర్షాభావ పరిస్థితులు, తుఫాన్ల కారణంగా పంటలు నష్టపోయిన రైతుల సమస్యలతో పాటు, అమెరికాతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రభావంతో పత్తి, పాల ఉత్పత్తిదారులు, ఆక్వా రైతులకు ఎదురవుతున్న నష్టాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించి పేద రైతులను భూములకు దూరం చేసే విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమ కార్యాచరణ రూపొం దించనున్నట్లు చెప్పారు.అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసేలా తీసుకొస్తున్న అటవీ నిబంధనలు, వ్యవసాయ కార్మికులకు కీలకమైన ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి పథకంగా మార్చే ప్రయత్నాలు, పేదలకు ఉపాధి అవకాశాలు దూరం చేసే విధానాలపై కూడా చర్చించనున్నట్లు వివరించారు. ప్రాజెక్టుల పేరుతో ఎన్నికల్లో హామీలు ఇచ్చిన పాలకులు, వాటిని పూర్తి చేయకుండా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో విఫలమవుతున్న తీరుపై మహాసభల్లో చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.రైతాంగ సమస్యలపై చైతన్యం కల్పించి, హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా లక్షలాది మంది రైతులతో నిర్వహించనున్న బహిరంగ సభకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భూక్య వీరభద్రం విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో రైతు సంఘం వైరా డివిజన్ కార్యదర్శి దుర్గి కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె. నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, కె. ఉమావతి, కార్యదర్శివర్గ సభ్యులు రేగళ్ల మంగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్, పార్టీ నాయకులు కరపటి సీతారాములు, ముక్క సీతారాములు, పాసిని నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు ముండ్ల ఏకాంబరం, వల్లబోయిన కొండలరావు, గంగాధరని ఉపేందర్, ధరావత్ రవికుమార్, సీఐటీయూ నాయకురాలు వై. రాధ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గ రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- వంగర గ్రామ భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా కడారి బాబు
- ప్రధాన కార్యదర్శిగా మంచాల శ్రీనివాస్
- నవంబర్ 26న హుస్నాబాద్ నియోజకవర్గ రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపు



భీమదేవరపల్లి, నవంబర్ 10 (పీపుల్స్ డైలీ): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామస్థాయిలో రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో పాటు, ప్రజల్లో రాజ్యాంగ హక్కులు, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికల్లో గ్రామ శాఖ అధ్యక్షుడిగా కడారి బాబు, ప్రధాన కార్యదర్శిగా మంచాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గజ్జెల ప్రశాంత్, మేరుగు శ్రీకాంత్,భూనాద్రి వెంకటస్వామి, సలహాదారులుగా ఏనుక రాములు, రొడ్డ వీరస్వామి, కండె చక్రపాణి,కో-ఆర్డినేటర్‌గా కాల్వ నరేష్,సహాయ కార్యదర్శులుగా పొన్నాల రాజు, గజ్జెల వెంకట స్వామి,ఐలవేని సమ్మయ్య,వేముల రమేష్, కార్యవర్గ సభ్యులుగా మ్యాదరి సదానందం,మల్లమారి శ్రీనివాస్, ఐలవేని సమ్మయ్య,వేముల (పెద్ద) రమేష్ ఎన్నికయ్యారు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ఈ సందర్భంగా మండల జేఏసీ చైర్మన్ డ్యాగాల సారయ్య మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం దేశ ప్రజలకు కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి మౌలిక విలువలను పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26వ తేదీని పురస్కరించుకొని హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామ్య వాదులు, యువత, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల రాజ్యాంగ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఉప్పుల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు కండె సుధాకర్, ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల బిక్షపతి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, వార్డు సభ్యులు గజ్జెల సురేష్, మాజీ సర్పంచ్ కండె రమేష్, మాజీ వార్డు సభ్యులు గిన్నారపు కుమారస్వామి, మంచాల చంద్రమౌళి, గుండాల శంకర్, మిడిదొడ్డి తిరుపతి, రొడ్డ వీరయ్య, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ పీఎస్ పక్కనే భారీ చోరీ.. గోడకు కన్నం వేసి వెండి ఆభరణాల అపహరణ

- మేడ్చల్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న శ్రీ జగదాంబ జ్యువెలర్స్‌లో చోరీ
- షాపు వెనుక వైపు గోడకు రంధ్రం చేసి లోపలికి చొరబడిన దుండగులు
- భారీగా వెండి ఆభరణాలు అపహరణ.. విలువను లెక్కిస్తున్న పోలీసులు
- అదే దుకాణంలో రెండోసారి దొంగతనం జరగడంపై వ్యాపారుల్లో విస్మయం
- స్టేషన్ పక్కనే చోరీ జరగడంతో స్థానిక భద్రతపై వెల్లువెత్తుతున్న ఆందోళనలు



హైదరాబాద్ శివారు మేడ్చల్‌లో దొంగలు తీవ్రస్థాయిలో బరితెగించారు. ఏకంగా పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న నగల దుకాణాన్ని లక్ష్యంగా చేసుకుని చోరీకి పాల్పడ్డారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు ఆనుకుని ఉన్న 'శ్రీ జగదాంబ జ్యువెలర్స్' దుకాణంలో మంగళవారం వేకువజామున ఈ ఘటన వెలుగుచూసింది. గుర్తుతెలియని దుండగులు దుకాణం వెనుక వైపు గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించి, పెద్ద ఎత్తున వెండి ఆభరణాలను దోచుకెళ్లారు.వివరాల్లోకి వెళితే.. శ్రీ జగదాంబ జ్యువెలర్స్ యజమాని శేషమల్ చౌదరి కుమారుడు అజయ్ చౌదరి మంగళవారం ఉదయం యథావిధిగా దుకాణాన్ని తెరిచేందుకు వచ్చారు. షాపు తెరిచి చూడగా, వెనుక వైపు గోడ పగలగొట్టి ఉండటంతో పాటు లోపల ఉన్న వెండి వస్తువులు కనిపించకుండా పోయాయి. దీంతో షాపులో దొంగతనం జరిగిందని గుర్తించిన ఆయన, వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.గతంలో కూడా ఇదే దుకాణంలో చోరీ జరిగినట్లు తెలుస్తోంది. ఒకే షాపులో ఇలా రెండోసారి దొంగతనం జరగడం స్థానికంగా కలకలం రేపింది. అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో, అందునా పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న దుకాణంలోనే దొంగలు ఇంత ధైర్యంగా కన్నం వేయడంపై స్థానిక వ్యాపారులు, నివాసితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణ, రాత్రి వేళల్లో గస్తీపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాధితుడి ఫిర్యాదు మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్ సహాయంతో ఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరిస్తున్నారు. ఈ చోరీలో ఎంత విలువైన వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయనే విషయాన్ని ఇంకా నిర్ధారించాల్సి ఉందని పోలీసులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించేందుకు చర్యలు ముమ్మరం చేశారు.

వలస సుభాష్ చంద్రబోస్ ను పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి



కోహెడ నవంబర్ 10 (పీపుల్స్ డైలీ) : కోహెడ మండలం, కూరెల్ల గ్రామానికి చెందిన సంకల్ప స్వచంద సేవా సంస్థ అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ తల్లి వలస కమలాదేవి గత ఐదు రోజుల క్రితం అనారోగ్యం తో మరణించగా నేడు కురేళ్లలోని వారి నివాసంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి సుభాష్ ను పరామర్శించి కమలదేవి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, వారి చిత్రపటానికిపూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇప్పలపల్లి అనంత రాములు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండమీది రాజమౌళి, దర్శనాల మహేందర్, శ్రీనివాస్, వేముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన గుండేటి వాసుదేవ్

సిపిఐ లో చేరిన సిపిఎం మండల కార్యదర్శి



సైదాపూర్ నవంబర్ 10 (పీపుల్స్ డైలీ): సైదాపూర్ మండల సిపిఎం మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్ కరీంనగర్ లో జరిగిన సమావేశంలో సిపిఐ జాతీయ నాయకుల మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి సమక్షంలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో సిపిఎం నుండి సిపిఐ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు మండల కార్యదర్శి లంక దాసరి కళ్యాణ్ మహేష్ శ్రీనివాస్ రాజయ్య కొమురయ్య తదితరు నాయకుల సమక్షంలో సిపిఐలో చేరారు

కారేపల్లి ఎస్సైగా వి. రమేష్ బాధ్యతల స్వీకరణ

నూతన ఎస్సైకు ఘనంగా సన్మానం.. శుభాకాంక్షలు తెలిపిన వివిధ సంఘాల నాయకులు



సింగరేణి,(కారేపల్లి) నవంబర్ 10 (పీపుల్స్ డైలీ) : సింగరేణి మండలం కారేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా వి. రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్, ఎమ్మార్పీఎస్ సింగరేణి మండల కార్యదర్శి రాయల శ్రీనివాస్, లంబాడీ హక్కుల పోరాట సమితి సింగరేణి మండల అధ్యక్షులు గుగులోత్ నరేష్‌లు నూతన ఎస్సై వి. రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ఆయన విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎస్సై వి. రమేష్ మాట్లాడుతూ కారేపల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు భాగస్వాములు కావాలని కోరారు.

కేశవపట్నం ఎస్ ఐ గా నరేష్ రెడ్డి బాధ్యతలు

శంకరపట్నం: పీపుల్స్ డైలీ: నవంబర్ : 10 : కేశవపట్నం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ నంది రెడ్డి నరేష్ రెడ్డి మంగళవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కరీంన గర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై కేశవపట్నం కు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై శేఖర్ టూ టౌన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భం గా ఏ ఎస్ఐ సంపత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మోహన్ , పోలీస్ సిబ్బంది నరేష్ రెడ్డికి స్వాగతం పలికారు.



షామీర్‌పేట సమీపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆత్మహత్య

కొంపల్లికి చెందిన 52 ఏళ్ల రియల్ ఎస్టేట్ వ్యాపారి గౌరీ శంకర్ వరప్రసాద్ ఆత్మహత్య

లక్ష్మాపూర్ చెరువు కట్ట సమీపంలో పురుగుల మందు తాగి బలవన్మరణం



ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శామీర్‌పేట పోలీసులు

మేడ్చల్ జిల్లా కొంపల్లికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గౌరీ శంకర్ వరప్రసాద్ (52) షామీర్‌పేట పరిధిలో సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నారు. ముంచింతలపల్లి సమీపంలోని లక్ష్మాపూర్ చెరువు కట్ట వద్ద ఆయన గుర్తుతెలియని పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. షామీర్‌పేట పోలీసుల వివరాల ప్రకారం.. గౌరీ శంకర్ వరప్రసాద్ గత కొంతకాలంగా రియల్ ఎస్టేట్ రంగంలో వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే, ఆయన పెట్టిన పెట్టుబడులు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో తీవ్రమైన ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్నారు. అప్పులు పెరిగిపోవడం, వ్యాపారంలో నష్టాలు రావడంతో గత కొద్ది రోజులుగా ఆయన తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఈ ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ప్రత్యామ్నాయంగా పౌల్ట్రీ ఫామ్ ఏర్పాటు చేయాలని వరప్రసాద్ భావించారు. ఆ వ్యాపారానికి తగిన స్థలాన్ని వెతికే క్రమంలో ఆయన తన ద్విచక్ర వాహనంపై షామీర్‌పేట పరిసర ప్రాంతాలకు వెళ్లారు. లక్ష్మాపూర్ చెరువు కట్ట సమీపంలో ఆయన సంచరిస్తుండటాన్ని స్థానిక గ్రామస్తులు చివరిసారిగా గమనించారు. ఆ తర్వాత తీవ్ర నిరాశతో ఆయన వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగినట్లు తెలుస్తోంది. చెరువు కట్ట వద్ద అపస్మారక స్థితిలో పడి ఉన్న వరప్రసాద్‌ను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న శామీర్‌పేట పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే ఆయన ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని, ఘటనపై కేసు నమోదు చేసుకుని పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

జూబ్లీహిల్స్‌లో తాగునీటి వృథా.. డెయిరీ సంస్థకు రూ.20 వేల జరిమానా

ఫ్లోర్ శుభ్రం చేయడానికి తాగునీటిని వాడిన అక్షయకల్ప సంస్థకు జరిమానా

వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి వృథాపై నగరవ్యాప్తంగా కఠిన తనిఖీలు



హైదరాబాద్‌లో తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లో తాగునీటిని ఫ్లోర్ శుభ్రం చేయడానికి వినియోగించినందుకు గాను ప్రముఖ సంస్థ అక్షయకల్ప ఫార్మ్స్ అండ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.20,000 జరిమానా విధించారు. జూబ్లీహిల్స్ రోడ్ నెం.70లోని జర్నలిస్ట్ కాలనీలో ఉన్న అక్షయకల్ప ప్రాంగణంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటిని నేల శుభ్రపరచడానికి వాడుతున్నట్లు గుర్తించి, వెంటనే జరిమానా విధించారు. అంతేకాకుండా నిబంధనల ప్రకారం ఆ సంస్థ మురుగునీటి కనెక్షన్‌ను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో నీటి వృథాను అరికట్టేందుకు జలమండలి తనిఖీలను ముమ్మరం చేసింది. తాగునీటిని కేవలం తాగడానికి, వంట అవసరాలకు మాత్రమే వినియోగించాలని నగరవాసులకు, వాణిజ్య సంస్థలకు స్పష్టం చేసింది. ఫ్లోర్ క్లీనింగ్, వాహనాలు కడగడం, తోటపని, నిర్మాణ పనులకు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నుంచి సరఫరా అయ్యే ట్రీటెడ్ వాటర్‌ను వాడుకోవాలని సూచించింది. నగరవ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఎక్కడైనా తాగునీటి వృథా జరుగుతుంటే, దానికి సంబంధించిన ఫొటోలు లేదా వీడియోలతో 99499 30003 అనే వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు.

నల్గొండ పోలీస్ క్వార్టర్స్‌లో ఘోరం.. మహిళా హోంగార్డు దారుణ హత్య!

నల్గొండ జిల్లా కేంద్రంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళా హోంగార్డు తన భర్త చేతిలోనే హత్యకు గురైనట్టు అనుమానిస్తున్నారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పోలీస్ క్వార్టర్స్‌లో ఈ విషాదం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న మెహబూబ్ బీని ఆమె భర్త సతీశ్ గొంతు నులిమి హత్య చేసినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. వీరిది కులాంతర వివాహం అని సమాచారం. సతీశ్ గతంలో హోంగార్డుగా పనిచేసినట్టు తెలుస్తోంది. కొంతకాలంగా వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలోనే ఈ హత్య జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వన్-టౌన్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు దారితీసిన కచ్చితమైన కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

ఏఐ ఇంజనీరింగ్‌పై 3 నెలల కొత్త కోర్సు తెచ్చిన ఐఐటీ హైదరాబాద్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో నైపుణ్యాలు పెంచుకోవాలనుకునే వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) హైదరాబాద్ సరికొత్త ప్రోగ్రామ్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఏఐ వ్యవస్థలను వాస్తవ వ్యాపార రంగంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు వీలుగా 'ఫార్వర్డ్ డిప్లాయ్డ్ ఇంజనీరింగ్ (ఎఫ్డీఈ) ప్రాక్టీషనర్ ప్రోగ్రామ్' పేరిట 3 నెలల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించింది. ఇందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ కోర్సు 2026 డిసెంబర్ 5న ప్రారంభం కానుంది. మొత్తం 13 వారాల పాటు సాగే ఈ ప్రోగ్రామ్‌లో 52 ఆన్‌లైన్ సెషన్లు (156 గంటల లైవ్ క్లాసులు) ఉంటాయి. ఆన్‌లైన్ తరగతులతో పాటు తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా కంది వద్ద ఉన్న ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో మూడు ఐచ్ఛిక (ఆప్షనల్) క్యాంపస్ సెషన్లలో పాల్గొనే అవకాశం కూడా కల్పిస్తున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఖఅశ్రీఖబఅఎష్ట్రజూఖ.ఎంవ.అఱ్ఱ్ష్ట్ర.ఖఎ.అఅ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏఐ ప్రాజెక్టులను కేవలం ప్రయోగాల దశకే పరిమితం చేయకుండా, వాటిని కంపెనీల సాఫ్ట్‌వేర్, డేటాబేస్, వ్యాపార ప్రక్రియలతో ఎలా అనుసంధానించాలో ఈ కోర్సులో సమగ్రంగా నేర్పిస్తారు. ఏజెంటిక్ ఏఐ వ్యవస్థలు, వర్క్‌ఫ్లో ఆటోమేషన్, ఏపీఐల అనుసంధానం వంటి కీలక అంశాలపై ప్రాక్టికల్ ప్రాజెక్ట్‌ల ద్వారా శిక్షణ ఇస్తారు.

పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలకు ఏడాదిలోనే పరిష్కారం

- **జూనియర్ అసిస్టెంట్ నుంచి అడిషనల్ కమిషనర్ వరకు పదోన్నతులు.. రఘునందన్ రావు పనితీరుకు ఉద్యోగ సంఘం ప్రశంసలు**
- **తెలంగాణ ఆర్థిక శాఖకు ముఖ్య సలహాదారుగా ఎం. రఘునందన్ రావును నియమించాలి -- కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**



హైదరాబాద్ నవంబర్ 10, (పీపుల్స్ డైరీ): తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖలో గత పదేళ్లుగా పెం/డింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను కేవలం ఏడాది కాలంలో పరిష్కరించేందుకు విశేష కృషి చేసిన రాష్ట్ర కమిషనర్ ఎం. రఘునందన్ రావుపై తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రశంసల వర్షం కురిపించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు శాఖలో పరిపాలనా సంస్కరణలు, పదోన్నతులు, బదిలీల విషయంలో ఆయన తీసుకున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. గత పదేళ్లుగా వాణిజ్య పన్నుల శాఖలో ఉద్యోగులకు సంబంధించిన సీనియారిటీ, బదిలీలు, పదోన్నతులు తదితర అనేక సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని ముజాహిద్ హుస్సేన్ తెలిపారు. గతంలో పనిచేసిన పలువురు కమిషనర్ల దృష్టికి ఉద్యోగ సంఘం తరఫున అనేకసార్లు సమస్యలను తీసుకెళ్లినా ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించలేదన్నారు. అయితే ఏడాది క్రితం రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం. రఘునందన్ రావు దృష్టికి ఉద్యోగ సంఘం ప్రతినిధులు సమస్యలను తీసుకెళ్లిన వెంటనే వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపించారని వెల్లడించారు. ముఖ్యంగా సీనియారిటీ జాబితాల సవరణ, బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన అంశాలపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుంచి అడిషనల్ కమిషనర్ స్థాయి వరకు అర్హత, సీనియారిటీ ఆధారంగా పదోన్నతుల ప్రక్రియ చేపట్టడం, వందలాది మంది ఉద్యోగులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం గొప్ప విషయమని అన్నారు. ఖాళీలు ఉన్న కార్యాలయాల్లో అవసరాలకు అనుగుణంగా ఉద్యోగుల బదిలీలకు కూడా చర్యలు తీసుకున్నారని తెలిపారు.

ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూర్చడంలో ప్రత్యేక కృషి

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రానికి జీఎస్టీ, వాణిజ్య పన్నుల రూపంలో ఆదాయం పెంచేందుకు ఎం. రఘునందన్ రావు విశేష కృషి చేస్తున్నారని ముజాహిద్ హుస్సేన్ తెలిపారు. ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని సమర్థవంతంగా సమీకరించేందుకు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ప్రత్యేకించి దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయాలకు సంబంధించిన పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. ఈ విషయంలో గతంతో పోలిస్తే మెరుగైన ఆదాయం సాధించేందుకు శాఖ అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేశారని పేర్కొన్నారు.

ఉద్యోగులకు అందుబాటులో ఉండే అధికారి

ఉద్యోగులు తమ సమస్యలపై నేరుగా కమిషనర్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించినప్పుడు చిరునవ్వుతో స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇవ్వడం ఆయన ప్రత్యేకత అని ముజాహిద్ హుస్సేన్ అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, శాఖ అభివృద్ధి, ప్రభుత్వ ఆదాయ వృద్ధి అనే మూడు అంశాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తున్నారని కొనియాడారు.

రఘునందన్ రావుకు కీలక బాధ్యతలు అప్పగించాలి

ఎం. రఘునందన్ రావు వంటి అనుభవజ్ఞుడైన, నీతి నిజాయితీలతో పనిచేసే అధికారిని రాష్ట్ర ప్రభుత్వం సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని ముజాహిద్ హుస్సేన్ కోరారు. ఆయన పదవీ విరమణ వయస్సు, సర్వీసు పొడిగింపు అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. లేదా ఆయన పదవీ విరమణకు ముందే తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖకు ముఖ్య సలహాదారుగా క్యాబినెట్ హోదాతో నియమించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఆదాయ వృద్ధి విధానాలను అధ్యయనం చేసి, వాటిలోని ఉత్తమ విధానాలను తెలంగాణలో అమలు చేయడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు మరింత ఆదాయం సమకూర్చేందుకు రఘునందన్ రావు వంటి అనుభవజ్ఞులైన అధికారి సేవలు ఉపయోగపడ తాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న ప్రజా సంక్షేమ పథకాలకు అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణలో కూడా ఆయన సేవలు దోహదపడతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచడంతో పాటు ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపుతున్న ఎం. రఘునందన్ రావు సేవలను ప్రభుత్వం గుర్తించి, ఆయనకు మరింత కీలక బాధ్యతలు అప్పగించాలని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

దక్షిణ కొరియా అంతర్జాతీయ వేదికపై ములుకనూరు సహకార సంఘం

సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి



భీమదేవరపల్లి, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ): ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సంఘం అంతర్జాతీయ స్థాయిలో మరో కీలక ముందడుగు వేసింది. భారతదేశం--దక్షిణ కొరియా మధ్య ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, పారిశ్రామిక సహకారాన్ని పెంపొందించడం, అంతర్జాతీయ వాణిజ్య అవకాశాలను అన్వేషించడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడం లక్ష్యంగా అసోచామ్ (ASSOCHAM -- Associated Chambers of Commerce and Industry of India) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధి బృందం పర్యటనలో ములుకనూరు సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 6, 2026 వరకు జరిగిన ఈ పర్యటనలో దేశంలోని వివిధ ప్రముఖ సంస్థలకు చెందిన వ్యాపార, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొన్నారు. భారతీయ వ్యవసాయ ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, ఆహార శుద్ధి సాంకేతికతను అభివృద్ధి చేయడం, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించడం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ వంటి అంశాలపై పర్యటనలో ప్రత్యేకంగా దృష్టి సారించారు. పర్యటనలో భాగంగా దక్షిణ కొరియాలోని ప్రముఖ జాతీయ ఆహార పరిశ్రమల సముదాయం ఫుడ్‌పోలిస్ (FOODPOLIS -- National Food Cluster of South Korea) ను సందర్శించి అక్కడి ఆహార శుద్ధి సాంకేతికత, నాణ్యతా ప్రమాణాలు, పరిశోధన, అభివృద్ధి, అంతర్జాతీయ మార్కెటింగ్ విధానాలను పరిశీలించారు. అదేవిధంగా సౌత్ కొరియన్ నేషనల్ ఫిషరీస్ సైన్స్ మ్యూజియాన్ని సందర్శించి ఆహార రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తుల అభివృద్ధికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ ఆహార ఉత్పత్తి సంస్థలు పాల్గొన్న కోఎక్స్ ఫుడ్ వీక్-- 2026 (COEX FOOD WEEK 2026) ప్రదర్శనను సియోల్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో సందర్శించి అంతర్జాతీయ ఆహార ఉత్పత్తులు, ఆధునిక ప్యాకేజింగ్, ప్రాసెసింగ్ సాంకేతికతలు, నూతన వాణిజ్య అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొరియాలోని ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ రమేష్ అయ్యర్, సియోల్‌లోని భారత రాయబార కార్యాలయానికి చెందిన ఐఎఫ్ఎస్ అధికారి మిని దేవి కుమంలను ప్రవీణ్ రెడ్డి కలుసుకున్నారు. ఈ సమావేశంలో భారతీయ వ్యవసాయ, ఆహార ఉత్పత్తులకు దక్షిణ కొరియాలో ఉన్న వాణిజ్య అవకాశాలు, సహకార సంస్థల ద్వారా అంతర్జాతీయ వ్యాపారాన్ని ప్రోత్సహించడం, నూతన మార్కెట్లను అన్వేషించడం వంటి అంశాలపై చర్చించారు. ములుకనూరు సహకార సంఘం ఇప్పటికే రైతుల నుంచి నేరుగా ధాన్యం, విత్తనాలను సేకరిస్తూ నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ములుకనూరు రైస్, ములుకనూరు సీడ్స్ బ్రాండ్ల ద్వారా మార్కెట్లో ప్రత్యేక గుర్తింపును సాధిస్తోంది. రైతులకు నిరంతర శిక్షణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు పంట ఉత్పత్తి దశ నుంచి తుది ఉత్పత్తి వరకు నాణ్యతా నియంత్రణ చర్యలు చేపడుతోంది. ఈ సందర్భంగా అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆదాయం పెరగాలంటే రైతులు వ్యక్తిగతంగా కాకుండా ములుకనూరు సహకార సంఘం తరహాలో సంఘటితమై పనిచేయాలని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను కేవలం విక్రయించడానికే పరిమితం కాకుండా వాటికి విలువ జోడించి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉత్పత్తులుగా తయారు చేయాలని పేర్కొన్నారు. నాణ్యత, ఆధునిక సాంకేతికత, సమష్టి కృషితో ప్రపంచ మార్కెట్లలో భారతీయ రైతుల ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావచ్చని తెలిపారు.

ములుకనూరు సహకార సంఘం సాధించిన విజయాలను అంతర్జాతీయ వేదికలపై పరిచయం చేయడంతో పాటు ప్రపంచస్థాయి ఆహార సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం, అంతర్జాతీయ ఎగుమతి అవకాశాలను అన్వేషించడం, విలువ ఆధారిత ఆహార ఉత్పత్తుల తయారీ, నూతన ఉత్పత్తుల అభివృద్ధి, ఆధునిక ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ విధానాలను సంఘంలో అమలు చేయడంపై ఈ పర్యటనలో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇప్పటికే అమెరికా వంటి అంతర్జాతీయ మార్కెట్లకు బియ్యం ఎగుమతి చేసే ప్రయత్నాలను ములుకనూరు సహకార సంఘం ప్రారంభించిన నేపథ్యంలో దక్షిణ కొరియా పర్యటన ద్వారా లభించిన పరిచయాలు, సాంకేతిక పరిజ్ఞానం, వాణిజ్య అవకాశాలు సంఘం భవిష్యత్తు అభివృద్ధికి మరింత దోహదప డనున్నాయి. ఒక గ్రామీణ సహకార సంఘంగా ప్రారంభమైన ములుకనూరును అంతర్జాతీయ వ్యాపార, సాంకేతిక వేదికలపై నిలబెట్టాలనే అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముందుచూపు, చొరవ, రైతు సంక్షేమం పట్ల నిబద్ధతకు ఈ పర్యటన మరో నిదర్శనంగా నిలుస్తోంది. ఈ అంతర్జాతీయ అనుభవాలు తెలంగాణ రైతుల ఆదాయాభివృద్ధికి, సహకార రంగం బలోపేతానికి, భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లలో గుర్తింపు తీసుకురావడానికి దోహదపడనున్నాయి.

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు: కవిత

- **ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా**
- **సిబ్బంది ఆందోళనకు మద్దతు తెలిపిన కవిత**
- **వర్సిటీకి ఇస్తానన్న రూ.1,000 కోట్ల నిధులు ఎక్కడంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన వైనం**



హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట నాన్‌టీచింగ్ ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం మద్దతు తెలిపారు. కాంట్రాక్ట్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన కవిత... రాష్ట్ర ప్రభుత్వంపై, విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశ్వవిద్యాలయ పరిపాలన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఉద్యోగులను ఓయూ వీసీ పట్టించుకోవడం లేదని, ఆయన ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని కవిత అన్నారు. సుమారు 35 ఏళ్లుగా ఉద్యోగులు వివిధ ప్రభుత్వాల హయాంలో దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బంది పోరాటానికి పర్మినెంట్ ఉద్యోగులు కూడా మద్దతు తెలపడాన్ని ఆమె ప్రశంసించారు. విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, నాన్‌టీచింగ్ సిబ్బంది న్యాయమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని తప్పుబట్టారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన పగడాల

ఆత్మకూర్, నవంబర్ 10(పీపుల్స్ డైరీ): మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన పోరెడ్డి లక్ష్మారెడ్డి, పెంచికలపేట గ్రామానికి చెందిన నామసాని ఆగమ్మ కుటుంబాలను బీజేపీ నాయకులు పగడాల కాళీప్రసాదరావు మంగళవారం సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి మనోధైర్యం కల్పించారు.అదేవిధంగా పెంచికలపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొలగాని రాజేందర్, కొలగాని ఐలమ్మలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో పేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా కాళీప్రసాద్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ శ్రావణ్ కుమార్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ రెడ్డి, మండల అధ్యక్షుడు నరేష్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి రూ.87,92,453 నిధులు



మట్టివాడ, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య (బడ్జెట్) సమావేశం వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగింది. ఈ సమావేశంలో 2026-27 సంవత్సరపు జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ బడ్జెట్ ను చర్చించి మొత్తం రూ.87,92,453/-లకు బడ్జెట్ ను ఆమోదించారు. గ్రంధాలయ భవన నిర్మాణాలకు రూ. 30,000,00లు, పుస్తకాల కొనుగోలుకు 5,60,000లు, ఫర్నిచర్ కోనుగోలుకు రూ 3,00, 000లు బడ్జెట్ లో ఆమోదించారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి నూతన భవన నిర్మాణం కొరకు స్థల సేకరణ, నిధులు సమీకరించాలని తీర్మానించడం జరిగిందన్నారు. వరంగల్ జిల్లాలో శాఖా గ్రంధాలయాలకు నూతన భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే, ఎంపీ ఫండ్సు ను ప్రభుత్వ నిధులను ఖర్చు చేయుటకు తీసుకురావాలని కూడా తీర్మానించడం జరిగిందన్నారు. సిబ్బంది ఖాళీల భర్తీకి ఔట్సోర్సింగ్ పోస్టుల నియామకం కొరకు తీసుకురావాలని తీర్మానించినట్లు ప్రకాష్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.బుగ్గారెడ్డి, వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రశాంత్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కే.కల్పన, పౌర సంబంధాల జిల్లా సమాచార అధికారి శ్రీమతి బి.ప్రేమలత, జిల్లా వయోజన విద్యాధికారి జె.రమేష్ రెడ్డి, గ్రేడ్-1 లైబ్రరీ వి.అర్జున్, మేకల చిన్నబాబు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్, చీరల పంపిణీ



మట్టివాడ, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా పాత బీటుబజారు లోని జిల్లా కార్యాలయం ముందు మహిళలకు కుట్టు మిషన్లు, చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మాతృ సంస్థ అయిన మహాసభ అధ్యక్షులు అనేక పదవులు పొంది ఆర్యవైశ్యులకు సేవా దృక్పథంతో ఐక్యతకు దోహదపడుతున్న అమరవాది లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా కుట్టుమిషన్లు, చీరల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే కాలంలో ఉన్నతమైన పదవులు పొంది ఆర్యవైశ్య ఐక్యతకు దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఓలం సదాశివుడు, సోమా అశోక్, అల్లాడి బద్రి, పాల మురళీధర్, చిన్నాల సురేష్, సుద్దాల రమేష్, యాద రవికుమార్, రఘు పుల్లూరు, తాటిపల్లి రాజమణి, సుప్రియ, పెద్ది రాజు, ఇమ్మడి శ్యాంబాబు, పోశెట్టి శ్రీనివాస్, సుధాకర్ పటూరి, బొజ్జ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, యాద గణేష్, సరిత, లత తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో ఆటల పోటీలు ప్రారంభం



కేసముద్రం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : నవంబర్ 14న తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం(బాలల దినోత్సవం) సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా ఆటల పోటీలు ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథులు ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ పిల్లలంటే ఆయనకు ఎంతో ప్రేమ. అందుకే పిల్లలందరూ ఆయనను చాచా నెహ్రూగా ఆప్యాయంగా పిలుచుకునేవారు. చదువుతో పాటు ఆటలు కూడా మన జీవితంలో ఎంతో ముఖ్యమైనవి. ఆటలు మనకు క్రమశిక్షణ, సమయ పాలన, పట్టుదల, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను నేర్పిస్తాయి.గుర్తుంచుకోండి విద్యార్థులారా గెలుపు అనేది మన ప్రతిభకు గుర్తింపు. ఓటమి అనేది మనకు ఒక కొత్త పాఠం.పోటీలో పాల్గొనడం అనేది మొదటి విజయం. గెలిచినప్పుడు గర్వపడకూడదు, ఓడినప్పుడు నిరాశ చెందకూడదు. తోటి విద్యార్థులను గౌరవిస్తూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి. మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మీరు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. ఈ సందర్భంగా మన ముఖ్య అతిథి యాదగిరి, ప్రిన్సిపాల్ పరిమి నవీన్, స్థానిక సర్పంచ్ సుజాత రామ చంద్రన్, వార్డు సభ్యుడు పిచ్చయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యార్థుల సంతోషం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం. ఉపాధ్యాయులు మద్దినేని వీరబాబు, యాకయ్య సోమయ్య విజయ కుమారి, హెల్త్ కేర్ ప్రవళిక కంప్యూటర్ ఆపరేటర్ రమ్య, రేణుక అరుణ రమేష్, చంద్రమోహన్, చంద్రశేఖర్ దుర్గాప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

తాగునీటి పైపులైన్ మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి!

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న

మట్టెవాడ, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : దేశాయిపేట ప్రధాన ఫిల్టర్ బెడ్ నుంచి ఎంజీఎం ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఎల్బీ కళాశాల, వరంగల్ డెయిరీతో పాటు కాకతీయ కాలనీ తదితర ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైన్ మరమ్మతు, మార్పిడి పనులను వేగవంతంగా పూర్తి చేసి, నీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం ములుగు రోడ్డు వద్ద కొనసాగుతున్న ప్రధాన పైపులైన్ మార్పిడి పనులను కమిషనర్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిజాం కాలం నాటి సుదీర్ఘకాలంగా వినియోగంలో ఉన్న పాత పైపులైన్‌లో ఏర్పడిన లీకేజీల కారణంగా మరమ్మతు



పనుల్లో భాగంగా కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తున్న తీరును పరిశీలించి, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి ఎంజీఎం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వంటి ప్రధాన వైద్య సంస్థలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎల్బీ కళాశాల, వరంగల్ డెయిరీ, కాకతీయ కాలనీ తదితర ప్రాంతాల ప్రజలకు సైతం నీరు అందేలా త్వరతగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పైపులైన్ పనులు పూర్తయిన వెంటనే పరీక్షలు నిర్వహించి, తాగునీటి సరఫరాను అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. నగర ప్రజలకు, ముఖ్యంగా ఆసుపత్రులకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించడంలో అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పని చేయాలని కమిషనర్ సూచించారు. ఈ పర్యటనలో సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవికుమార్, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

పరకాల, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : పరకాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అధికారులు, సిబ్బంది హాజరు, పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. హాజరు రిజి స్టర్‌ను పరిశీలించి, విధులకు హాజరు కాని అధికారులు, సిబ్బంది పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహిం చేది లేదని, సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించి,



ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పట్టణ అభివృ ద్ధి, పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు, రోడ్ల నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆడబిడ్డకు అండగా నిలిచిన "ఉబుంటు టీం"



దుగ్గొండి, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, నాచినపల్లి గ్రామానికి చెందిన నంగునూరు ప్రత్యూష తన తల్లిదండ్రులను, తోడబుట్టిన అన్నయ్యను కోల్పోయి విధి వంచనకు గురై అనాథగా మిగిలిపోగా ఆమెకు ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ "ఉబుంటు టీం" అండగా నిలిచింది. ఆమె తల్లిదండ్రులు స్వరూప, చేరాలు 20 ఏళ్ల క్రితమే చనిపోగా, అన్నితానై పెంచుకున్న తోడబుట్టిన అన్నయ్య కూడా గుండెపోటుకు గురై అకస్మాత్తుగా మరణించగా ఆ యువతి ఎవరూ లేని అనాథగా మిగిలిపోయిన విషయం తెలుసుకున్న "ఉబుంటు టీం" అనే ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ మానవత్వంతో స్పందించి తక్షణసాయంగా పదివేల రూపాయలు పంపగా "ఉబుంటు టీం" ప్రతినిధి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి, స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజుతో కలిసి బాధిత యువతికి అట్టి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు స్థానికులు ప్రభుత్వ ఉపాధ్యాయులు దేవేందర్, కొత్తపెల్లి నరసయ్య , పెండ్యాల స్వామి, నంగునూరు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు మంజూరైన కోర్టును ఏటూరునాగారంలోనే నిర్మించాలి

తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం శ్రీకాంత్



నూగురు వెంకటాపురం, నవంబర్ 10(పీపుల్స్ డైరీ) : ములుగు జిల్లాకు మంజూరు చేసిన కోర్టు భవనాన్ని షెడ్యూల్డ్ ఏరియాలోనే ఆదివాసి ప్రజలకు, అలాగే ఈ ప్రాంతంలో నివసించే ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏటూరు నాగారంలోనే నిర్మించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ వెంకటాపురం మండల అధ్యక్షుడు పూనెం శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని రహదారులు భవనాలు అతిథి గృహ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏటూరు నాగారంలో కోర్టు నిర్మాణం చేపట్టినట్లయితే కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, మంగపే ట, తాడ్వాయి, గోవిందరావుపేట మండలాల ప్రజల కు సుమారు 30 కిలోమీటర్ల పరిధిలోనే కోర్టు సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. మారుమూ ల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు న్యాయ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రయాణ ఖర్చులు, ఆర్థిక భారం తగ్గించుకునే అవకా శం ఉంటుందని తెలిపారు. పేదలు, వృద్ధులు, మహి ళలు, గిరిజన ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొ ని ప్రభుత్వం ఏటూరు నాగారంలోనే కోర్టు నిర్మాణా నికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వంలోని పెద్దలు గిరిజన ప్రాంతాల ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ విషయంలో ఈ ప్రాంత మంత్రి చొరవ చూపాలని, కోర్టును ఏటూరు నాగారంలో నిర్మించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల ఉపాధ్యక్షులు రేగ నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మిచ్చ సురేష్, ఆదివాసి విద్యార్థి సంఘం మండల ప్రధాన కార్యదర్శి పాయం శశి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పర్షిక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన బిఆర్‌టియు నాయకులు



నర్సంపేట, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : నర్సంపేట మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ నరేష్‌రెడ్డిని బిఆర్‌టియు కార్మిక సంఘం ప్రతినిధులు అంగన్ వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

స్వేరోస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



దుగ్గొండి, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : ఈనెల 22న కాలేజీ కళాక్షేత్రంలో జరగనున్న స్వేరోస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి గ్రామాల నుంచి స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలిరావాలని దుగ్గొండి మండలంలోని మర్రిపల్లి మహమ్మదాపురం గ్రామాలలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల కన్వీనర్ గోర్కటి రాజ్ కుమార్ మండల నాయకులు జన్ను ప్రవీణ్ పెండ్లి రవి ఇట్టబోయిన స్వామి మాస కుమారస్వామి ఎరుకల ఎల్లారెడ్డి తలారి గణేష్ కుక్కముడి గోవర్ధన్ రాజేందర్ సురేష్ అశోక్ ప్రభాకర్ మిట్టపల్లి సుధాకర్ దామెర సుమన్ మాస నితిన్ సూరయ్య ఉదయ్ మహేందర్ రంజాన్ సుధాకర్ కుమారస్వామి సాంబయ్య వంశీ మాస సంతేజ రామకృష్ణ శ్రీను సునీల్ గ్రామ పెద్దలు స్వేరో ఆత్మీయ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట డిపో నుండి శబరిమలైకి ప్రత్యేక బస్సులు



నర్సంపేట పీపుల్స్ డైరీ నవంబర్ 10: నర్సంపేట డిపో పరిధిలోని అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలైకి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం. సరస్వతి తెలిపారు. ఈ మేరకు రాజపేట గ్రామంలో అయ్యప్ప భక్తులను నేరుగా కలిసి యాత్రకు సంబంధించిన వివరాలను, సదుపాయాలను వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది రాంబాబు తదితరులు పాల్గొన్నారు. శబరిమలై యాత్రకు వెళ్లాలనుకునే భక్తులు ముందస్తు రిజర్వేషన్ కోసం 9959226052, 7382856034, 9704644543 నెంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు..

ఎనిమిది మందిపై బైండోవర్!

మంగపేట, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గుడుంబా తయారీ స్థావరాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గుడుంబా తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు సీఐ మహేష్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మధుకర్, పోలీసు సిబ్బందితో కలిసి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీకి ఉపయోగిస్తున్నట్లు గుర్తించిన నాలుగు డ్రమ్ములు, పది బిందెలు, రెండు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీకి పాల్పడుతున్నట్లు గుర్తించిన ఎనిమిది మందికి ఎస్సై మధుకర్ కౌన్సెలింగ్ నిర్వహించి, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. అనంతరం ఎనిమిది మందిని మంగపేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు





సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో గుడుంబా తయారీ, విక్రయాల వల్ల ప్రజల ఆరోగ్యంపై పడే ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసులు తనిఖీలు చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గుడుంబా తయారీ, విక్రయాలపై నిరంతర నిఘా కొనసాగిస్తామని పోలీసులు స్పష్టం చేసినట్లు సమాచారం.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
బుధవారం, 11 నవంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 228

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



గీసుకొండ, నవంబర్ 10(పీపుల్స్ డైరీ) : గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో 15,16వ డివిజన్ గీసుగొండ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ఉ షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి ఉ షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 3186 మందికి 32 కోట్ల 89లక్షల 69వేల 576 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 3505 మంది లబ్ధిదారులకు 12కోట్ల 6 లక్షల 28 వేల 750 రూపాయల ను,ఎల్ఓసి పథకం ద్వారా 226మందికి 4కోట్ల 74 లక్షల 67 వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు. పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి ఉ షాదీ ముబారక్ , ముఖ్య మంత్రి సహాయనివి పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమని తెలిపారు.



వృద్ధులకు వెచ్చటి చెద్దర్లు పంపిణీ

నర్సంపేట, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : నర్సంపేట పట్టణంలోని పదవ వార్డు స్థానిక కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ నర్సంపేట వారు నిరుపేద వయోవృద్ధులకు చలికాలం నుండి రక్షణ పొందుటకు వెచ్చటి నాణ్యమైన చెద్దర్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ మాట్లాడుతూ రోటరీ స్వచ్ఛందంగా చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను సమాజ సేవలో చేయాల ని సూచించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు బొద్దిరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ వాతావరణ మార్పులు జరిగి చలి తీవ్రత పెరగడం వలన వృద్ధులు అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉంది కావున చలి నుండి రక్షించుకోవడంలో భాగంగా మా రోటరీ క్లబ్ కమిటీ నిర్ణయాల మేరకు నాణ్యమైన వెచ్చటి చెద్దర్లు పంపిణీ చేశారు. రోటరీ సెక్రెటరీ శ్రీ సిద్ద సుధాకర్ రోటరీ జోనల్ చైర్మన్ ఇరుకుల కోటేశ్వరరావు రోటరీ సీనియర్ సభ్యులు నామాల సత్యనారాయణ రోటరీ సభ్యులు గుడిపూడి పవన్ కుమార్ కొంత నరేందర్ వంగ రాజేందర్ వార్డు ప్రజలు పాల్గొని రోటరీ బృందాన్ని కరచాల ధరలతో వారి సేవలను అభినందించారు.

ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడి తీరుపై తిమ్మంపేట గ్రామస్థుల ఆగ్రహం!

మంగపేట కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారిన వ్యవహారం..

పార్టీ అధిష్ఠానం స్పందించాలని ప్రజల డిమాండ్

మంగపేట, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : మంగపేట మండల కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బసర్కాని హరికృష్ణ వ్యవహారశైలి ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆయన చేస్తున్న పనులపై తిమ్మంపేట గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ప్రజలకు, గ్రామానికి సంబంధించిన అంశాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన నాయకులు ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో అసలు వివాదానికి కారణాలేమిటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న నాయకుడు ప్రజల విశ్వాసాన్ని కాపాడేలా వ్యవహరించాలని, పార్టీ ప్రతిష్ఠకు భంగం కలగకుండా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ మండల, జిల్లా నాయకత్వం స్పందించి తిమ్మంపేట గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై విచారణ జరిపి వాస్తవాలను తెలుసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆగ్రహానికి అసలు కారణాలేమిటి? పార్టీ నాయకత్వం ఈ వ్యవహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? అనేది వేచి చూడాల్సి ఉంది.

అణగారిన వర్గాలకు తోడ్పాటు అందించడమే న్యాయసేవ కర్తవ్యం

తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి.హెచ్.పంచాక్షరీ



మొగుళ్లపల్లి, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : మండల కేంద్రంలో. జాతీయ న్యాయ సేవలు దినోత్సవం సురక్షిత్ బచ్చన్ అభియాన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి. అణగారిన వర్గాలకు తోడ్పాటు అందించడమే న్యాయ సేవ యొక్క ముఖ్య కర్తవ్యమని, న్యాయాన్ని పొందలేని నిస్సహాయులకు ఉచితంగా, సమర్థవం తంగా సత్వరంగా న్యాయాన్ని అందించడమే న్యాయ సేవాధికార సంస్థల ముఖ్య ఉద్దేశ్యమని తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సి.హెచ్. పంచాక్షరీ తెలిపారు. మొగుళ్ళపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి పంచాక్షరి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు తొడ్పాటును అందించడం న్యాయ సేవల చట్టం ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. ఎస్సి, ఎస్టీ లు, మహిళలు, చిన్నపిల్లలు, వయోవృద్ధులు న్యాయ సహాయాన్ని పొందడానికి అర్హులని, చిన్న పిల్లలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో సురక్షిత్ బచ్చన్ అభియాన్ కార్యక్రమం రూపొందించారని చిన్న పిల్లల పై జరిగే పొక్సో ఘటనలు నిర్మూలన జరగాలని, సైబర్ నేరల నుండి వారిని రక్షించాలని జడ్జి పేర్కొన్నారు. బాల్య వివాహాలు నిర్మూలన జరగాలని, ఉచిత, నిర్భంద విద్య హక్కు చట్టం, బాల కార్మిక చట్టాల పై అవగాహనా కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి. తాడూరి మహతి వైష్ణవి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, మొగుళ్ళపల్లి ఎస్సై ఎం. సురేష్, ఎంఈవో కుమార స్వామి, ఇంచార్జ్ హెడ్ మాస్టర్ వెంకన్న, ఎంజేపీ స్కూల్ ఇంచార్జి విజయ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్లు మంగళపల్లి శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

గో విజ్ఞానంలో అర్పణపల్లి విద్యార్థుల ప్రతిభ



కేసముద్రం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : గో విజ్ఞాన జిల్లా స్థాయి పరీక్షలో అర్పణపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో ప్రతిభ చూపించి రాష్ట్ర స్థాయికి ఎంపికై గ్రామానికి, పాఠశాలకు పేరు తెచ్చారు, ఈ పరీక్షలో అర్పణపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాల నుండి చిరుత కృపన్ తేజ్ బబ్బురు భువన్ సాయి అనే ఇద్దరు విద్యార్థులు ఎంపికై జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి గో విజ్ఞాన పరీక్షకు అర్హత సాధించారు, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు వారిని అభినందించారు, అర్పణపల్లి ముద్దు బిడ్డలు జిల్లాను దాటి రాష్ట్రానికి, చిన్న గ్రామం నుండి పెద్ద కలతో బయలుదేరిన కృపన్ తేజ్, భువన్ సాయిలకు హృదయపూర్వక అభినందనలు, రాష్ట్ర స్థాయిలో కూడా ఇదే సత్తా చాటి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి అని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



గణపురం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : గణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు గాజర్ల చింటూ ప్రసన్న దంపతుల కూతురు 2నెలల పసిపాప అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారి నివాసానికి వెళ్లి చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యుల ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా బుద్దారం గ్రామానికి చెందిన కత్తెరశాల లింగయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు, పరుశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణాచంద్రా రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు హఫీజ్, నాయకులు పిన్నింటి మణిదీప్ రావు, మామిండ్ల సాంబయ్య యాదవ్, మార్క సాయి గౌడ్, వాజిత్, నవీన్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఆదివాసులనే నియమించాలి

మంగపేట ఆదివాసి ప్రజాసంఘాల జేఏసి ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు డిమాండ్



మంగపేట, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంగపేట మండల జేఏసీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న ఎస్టీ కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులుగా ఆదివాసులనే నియమించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఐదవ, ఆరవ షెడ్యూల్ ద్వారా ఆదివాసులకు కల్పించిన హక్కులు, చట్టాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఎస్టీ కమిషన్‌పై ఉందన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని ఖనిజ సంపద, సహజ వనరులు, భూములు, అడవులు, పోడు భూములపై ఆదివాసుల హక్కులను కాపాడాలని కోరారు. అర్హులైన ఆదివాసీ రైతులకు పోడు భూముల పట్టాలు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసుల ఎదుర్కొంటున్న పాలు సమస్యలు, హక్కులు, జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలపై పూర్తి అవగాహన కలిగిన ఆదివాసీ ప్రతినిధులకే ఎస్టీ కమిషన్‌లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా పనిచేసేలా ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివాసి ప్రాంతాల అభివృద్ధికి తగిన నిధులు కేటాయించి ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు ఎట్టి సారయ్య దొర, తోలేం సుధాకర్,కొరెం మొగిలి, తోలేం రామకృష్ణ, చందా రమేష్, సొలం వెంకటేశ్వర్లు, ఈసం కృష్ణ, జిగట శ్రీను, సోలం సాయిబాబు, సున్నం మధు, తోలేం వెంకన్న,పూనెం నరసయ్య, అనేబోయిన నరేందర్ తదితరులు పాల్గొన్నారు

అనాథలైన బాలికలకు అండగా సీపీఐ



నల్లబెల్లి, నవంబర్ 10(పీపుల్స్ డైరీ) : తండ్రిని కోల్పోయి అనాథలుగా మారిన ఇద్దరు అమ్మాయిలకు సీపీఐ పార్టీ అండగా నిలిచింది. మండల కేంద్రమైన నల్లబెల్లికి చెందిన వర్కూరి శేఖర్ గత తొమ్మిది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. కాగా, గతంలోనే వీరి తల్లి కూడా అనారోగ్యంతో మరణించింది. తల్లిదండ్రి ఇద్దరినీ కోల్పోవడంతో వారి కుమార్తెలు శ్రావణి, అంకిత పెద్ద దిక్కు లేక తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ఈ విషయమై సీపీఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి ఆదేశాల మేరకు మండల పార్టీ నాయకులు స్పందించారు. నల్లబెల్లిలోని బాధిత బాలికల ఇంటికి వెళ్లి వారికి 50 కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు మామిండ్ల పెద్ద ఐలయ్య, కడియాల క్రాంతి కుమార్, అలాగే బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బొద్దుల దశరథం, నాగెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తల్లిదండ్రులను కోల్పోయిన ఆ బాలికలను ప్రభుత్వం మరియు దాతలు ఆదుకోవాలని కోరారు.

కేసముద్రం మున్సిపాలిటీలో విచిత్రం..

కాలువలో కరెంట్ పోలు ఉంటే పర్లేదు..

తాగే బోరు మాత్రం తొలగించాలా?

కమిషనర్ నోటీసుపై స్థానికుల ఆగ్రహం



కేసముద్రం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వెడల్పు పనుల్లో అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలువలోకి వచ్చిన కరెంట్ పోలు ఉంటే ఏం జరగదు కానీ, ప్రజలు తాగే నీటి బోరును మాత్రం తొలగించాలని మున్సిపల్ కమిషనర్ నోటీసు పంపడంపై ప్రజలు మండిపడుతున్నారు. కేసముద్రం మున్సిపాలిటీలో రోడ్డు వెడల్పులో భాగంగా రోడ్డు పక్కన ఉన్న కాలువలోకి కరెంట్ పోలు వస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలువలో కరెంట్ పోలు ఉంటే ప్రమాదం జరగదా? వర్షం వస్తే కరెంట్ షాక్ కొట్టి ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. కానీ అదే అధికారులు, ప్రజలు తాగడానికి వాడుకుంటున్న బోరును మాత్రం తొలగించాలని నోటీసు పంపారని, వెంటనే తీసివేయాలని ఆదేశించారని ఆరోపిస్తున్నారు. "కాలువలో కరెంట్ పోలు ఉంటే ప్రమాదం లేదు, కానీ మేం తాగే నీటి బోరు ఉంటేనే ప్రమాదమా? ప్రజల ప్రాణాల కంటే రోడ్డు వెడల్పే ముఖ్యమా? తాగే నీరు లేకపోతే మేం ఎక్కడికి పోవాలి?" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి బోరు తొలగిస్తే ఆ ప్రాంతంలోని కుటుంబాలకు తాగునీరు కరువవుతుందని, ముందు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా బోరు తొలగించడం సరికాదని వారు డిమాండ్ చేస్తున్నారు. ముందు కాలువలో ఉన్న కరెంట్ పోలు తొలగించి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని, ఆ తర్వాత తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించాలని స్థానికులు కోరుతున్నారు.

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక మహాకవి అందెశ్రీ..



భూపాలపల్లి, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ మట్టి వాసనను, పల్లె ప్రజల బతుకు చిత్రాన్ని, ఆత్మగౌరవ ఆకాంక్షలను తన అక్షరాల్లో పలికించిన మహాకవి అందెశ్రీ అని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ కొనియాడారు. మహాకవి అందెశ్రీ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడారు. అందెశ్రీ కవిత్వం కేవలం సాహిత్యానికే పరిమితం కాలేదని, అణగారిన వర్గాల గొంతుకగా, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిదాయకంగా నిలిచింద న్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు స్వరమిచ్చిన "జయ జయహే తెలంగాణ" గీతాన్ని రచించిన మహనీయుడు అందెశ్రీ అని, "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" వంటి రచనలతో మానవత్వాన్ని మేల్కొలిపారని, "పల్లె నీకు వందనాలమ్మో" వంటి గీతాలతో పల్లె సంస్కృతికి సాహిత్య గౌరవం తెచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర గీతంగా గుర్తింపు కోసం అందెశ్రీ ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసినా, గత పాలకుల హయాంలో స్పందన లభించకపోవడం బాధాకరమన్నారు.

ప్రభుత్వ ధరలకే మద్యం విక్రయించాలి

మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ



మొగుళ్ళపల్లి, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్స్ షాప్ యాజమానులు కుమ్మక్కు అయ్యి వైన్ షాపులో మద్యం అధిక ధరలకు విక్రయించడంతో పాటు, బెల్ట్ షాపుల ద్వారా కూడా ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతున్నారని మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించాలని, మద్యం విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అదేవిధంగా వైన్ షాపులు ప్రభుత్వం నిర్దేశించిన సమయపాలనను పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరపకూడదని అన్నారు. ఒక వైన్స్ లో మద్యం విక్రయాలు చేస్తూ, మరొక వైన్స్ లో కేవలం బెల్ట్ షాప్ లకు మద్యం అధిక ధరలకు సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, సామాన్య ప్రజలు అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని సంబంధిత ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పోలీస్ అధికారులకు ఘన సన్మానం



మంగపేట నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : మంగపేట మంగపేట మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు ఎసంగండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన పోలీస్ అధికారులను మర్యాదపూర్వ కంగా కలిసి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా మంగపేట పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ఐ మధుకర్, శ్రీకాంత్ లను సంఘం నాయకులు శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి సత్కరించారు. పోలీస్ అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు అభినందించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీ సుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఓదెల శ్రీనివాస్, దగం శ్యామ్ నారాయణ, సంకో టి, సంతోష్ , సురేష్, హరికృష్ణ, సత్యం నారాయణ, నవీన్ కొత్తపెల్లి , లింగయ్య, రవి, రమేష్ నరేష్ నగేష్ సురేష్ పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి భూమే భూ రీ-సర్వేకు ప్రమాణికం

ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో నిర్వహించి భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : రీ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన రికార్డులను రూపొందించడం కోసం చేపట్టిన భూ రీ-సర్వేకు క్షేత్రస్థాయిలో ఉన్న భూమే ప్రామాణికమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవెన్యూ గ్రామంలో పొలం కాల్వ గట్లపై ద్విచక్ర వాహనంలో ప్రయాణించి కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న విధానం, ఇప్పటివరకు పూర్తయిన, మిగిలిన ప్రక్రియ పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడుతూ... భూ రీ-సర్వే ఉద్దేశ్యం, సర్వే నిర్వహణ విధానం, భూ రికార్డుల క్రమబద్ధీకరణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రైతులు అడిగిన సందేహాలు, అనుమానాలను తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావులేకుండా ప్రతి అంశాన్ని రైతుల సమక్షంలో పరిశీలించి, వాస్తవాలను మాత్రమే నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... భూమి ఉండి పట్టాదారు పాస్‌బుక్‌లు లేని వారు, పట్టాదారు పాస్‌బుక్‌లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలోని భూ విస్తీర్ణం, హద్దులు, ఇతర వివరాలు రికార్డులతో సరిపోని వారు, అలాగే రికార్డుల్లో భూమి వివరాలు నమోదు కాని సందర్భాలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూమి హద్దుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, వివాదాలు తలెత్తకుండా రీ-సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రీ-సర్వేలో ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎవరు భూమిని సాగు చేస్తున్నారు, వారి పేరుపై ఎంత విస్తీర్ణం నమోదై ఉంది, పట్టాదారు పాస్‌బుక్ ఉందా లేదా, రికార్డుల్లో నమోదైన వివరాలు క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోతున్నాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదైన విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ విస్తీర్ణానికి మధ్య తేడా ఉంటే, చుట్టుపక్కల రైతుల సమక్షంలో కొలతలు నిర్వహించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని అన్నారు. అవసరమైన సందర్భాల్లో పంచనామా నిర్వహించి వివరాలను నమోదు చేయాలని అన్నారు. సర్వే సందర్భంగా సంబంధిత భూ యజమానికి వివరాలను తెలియజేసి, నిబంధనల ప్రకారం వారి సమ్మతిని నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి భూమికి సంబంధించిన వాస్తవ విస్తీర్ణం, హద్దులు, పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినయేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది, రైతులు, భూ యజమానులు తదితరులున్నారు.



వెలుగుమట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

ఇళ్ల నిర్మాణాలను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : ఖమ్మం నగరపాలక సంస్థ 15వ డివిజన్ పరిధిలోని వెలుగుమట్ల మోడల్ కాలనీలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులతో పాటు అన్ని రకాల మౌళిక వసతుల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అధికారులను ఆదేశించారు. వెలుగుమట్ల మోడల్ కాలనీని క్షేత్రస్థాయిలో సందర్శించిన కలెక్టర్, పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వెలుగుమట్ల మోడల్ కాలనీలో మొత్తం 300 ఇళ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన నివేదిక ప్రకారం ఇప్పటికే 22 ఇళ్ల నిర్మాణాలు పూర్తిగా ముగిసి ఫినిషింగ్ దశకు చేరగా, 119 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని వివరించారు. అలాగే 59 ఇళ్లు రూఫ్ లెవల్, 98 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయని, మిగిలిన ఇళ్ల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయిస్తున్నామని అన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు కలగకుండా ఇళ్ల నిర్మాణ స్టేజీని బట్టి ప్రతి సోమవారం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు వివిధ దశల్లో ఉన్న 205 ఇళ్లకు సంబంధించిన పేమెంట్లు పూర్తయ్యాయని, మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా వెంటనే విడుదల య్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కలెక్టర్ తనిఖీ సమయంలో హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, డీఈ కె.జగ్రామ్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ డీఈ నవ్యజ్యోతి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచంద్ర, అధికారులు, తదితరులున్నారు.

రెండు పడక గదుల ఇళ్ల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : ఖమ్మం జిల్లాలో వివిధ దశల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన రెండు పడక గదుల ఇళ్లను యథాస్థితిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందజేతకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం క్షేత్రస్థాయిలో పలు మండలాల్లోని రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామంలో 30, సింగిరెడ్డిపాలెం గ్రామంలో 48, శంకరగిరి తండా గ్రామంలో 30, కూసుమంచి మండలం మల్లెపల్లి గ్రామంలో 16, ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురంలో 192 అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇళ్ల నిర్మాణాలను ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో అదే స్థాయి నుంచి పూర్తి చేసుకునేందుకు అంగీకారంతో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించవలసిందిగా అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, పూర్తిగా పారదర్శకమైన విధానాన్ని అవలంబించాలని తెలిపారు. ఇళ్ల సముదాయాల వద్ద విద్యుత్, శానిటరీ, త్రాగునీటి సరఫరా తదితర మౌళిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నా రు. కలెక్టర్ పర్యటన సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్‌లు రాంప్రసాద్, సైదులు, విజయేందర్‌రెడ్డి, జయచంద్ర, హౌజింగ్ డీఈ కె.జగ్రామ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులున్నారు.



నేలకొండపల్లి పీఎస్‌ను సందర్శించిన సీపీ



ఖమ్మం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు పరిశీలించారు. సీసీటీఎన్ఎస్ (సీసీటీ ఎన్ఎస్) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, రహదారి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి పరిష్కరించాలని, కేసుల దర్యాప్తు పురోగతిని నిరంతరం సమీక్షించాలని, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడారు.

రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తున్న యువకుడిపై కేసు నమోదు



ఖమ్మం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : ప్రమాదకరంగా బైక్ స్టంట్లు చేస్తూ ప్రజల భద్రతకు విఘాతం కలిగిస్తున్న బానోత్ ఆనంతు (23) పై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. బైక్ స్టంట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలపేట ప్రాంతంలో టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఆధ్వర్యంలో ఎస్సై వరాలు శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 250 సీసీ టివిస్ 09ఎఫ్ఎల్ 6678 నెంబర్ బైక్ నెంబర్ తో రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తున్న బానోత్ ఆనంతు ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రోడ్లపై బైక్ స్టంట్లు చేస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. ఇప్పటికే నిఘా విభాగంతో పాటు పోలీస్ శాఖలోని వివిధ విభాగాల పోలీసులు సీరియస్‌గా దృష్టి పట్టారని, ప్రజలను భయభ్రాంతులకు గురైయేలా బైక్ స్టంట్లు చేస్తూ పట్టుబడితే చట్టవ్యతిరేక, తీవ్రమైన చర్యగా కేసులు తప్పవని పేర్కొన్నారు.

అండర్-17 ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు పినపాక విద్యార్థిని సుజాత ఎంపిక



పినపాక, నవంబర్ 10(పీపుల్స్ డైరీ) : పినపాక మండలం ఎల్జిరెడ్డిపల్లి ఏజీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని టి. సుజాత అండర్-17 ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 12వ తేదీ 2026న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మీట్‌లో ఆమె పాల్గొననుందని పిడి విజయ తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎదిగిన సుజాతను పలువురు అభినందిస్తూ, పోటీల్లో విజయం సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఎల్‌నినో ప్రభావం, నీటి సంరక్షణపై అవగాహన



కరకగూడెం, నవంబర్ 10(పీపుల్స్ డైరీ) : కరకగూడెం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్ దినేష్ కుమార్ అధ్యక్షతన ఎల్‌నినో ప్రభావం మరియు నీటి వనరుల సంరక్షణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశా నికి మండల స్థాయి అధికారులు, వివిధ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం వల్ల భవిష్యత్తు లో ఎదురయ్యే వాతావరణ పరిస్థితులు, కరువు నివారణ చర్యలు, నీటి వనరుల ప్రాముఖ్యత, వర్షపు నీటి సంరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై విస్తృతంగా చర్చించారు. అలాగే, ప్రతి గ్రామంలో నీటి వనరులను సంరక్షిస్తూ, భూగర్భ జలాల పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని, చెరువులు, కుంటలు, ఇంకుడు గుంతలను పునరుద్ధరిం చాలని సూచించారు. ప్రజల్లో నీటి సంరక్షణపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా బాధ్యతగా వాడాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. సమావేశంలో సర్పంచులు, కార్యదర్శులు తమ గ్రామాల్లో నీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శిలు, అధికారులు పాల్గొన్నారు.

పంచారామాల దర్శనానికి ప్రత్యేక బస్సులు

హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్

మట్టెవాడ, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : కార్తీక మాసం సందర్భంగా శైవ క్షేత్రాలైన పంచారామాలకు హనుమకొండ నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తెలంగాణలోని రామప్ప శ్రీ రామలింగేశ్వరాలయం, లక్నవరం సరస్సు, మేడారం సమ్మక్క సారాలమ్మ, మల్లూరు శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, బోగాత జలపాతం, కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామి దేవస్థా నం, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలతో పాటు హైదరాబాదు రామోజీ ఫిలిం సిటీ, సాలార్జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, ఆంధ్రప్రదేశ్ లోని ప్రసిద్ధి చెందిన పంచారామ క్షేత్రాలైన అమరావతి, ద్రాక్షారామం, భీమవరం, పాలకొల్లు, సామర్లకోటలలోని స్వామి వార్లను దర్శించుకునేలా ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా తమిళనాడులోని అరుణాచలంకు కూడా బస్సులు నడపడం జరుగుతుందని తెలిపారు. అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలై దేవస్థానానికి భక్తుల డిమాండ్ కు అనుగుణంగా ఈ ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని, మరిన్ని వివరాల కోసం 8977781103, 9493882464, 9949193893 నెంబర్లను సంప్రదించాలని డిఎం ధరంసింగ్ సూచించారు.

వెలుగుమట్లలో పేదల ముసుగులో భూమాఫియా రాజ్యం..!

అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం.. మిగిలిన దరఖాస్తులనూ పరిశీలించి స్థలాలు కేటాయిస్తాం : మంత్రి తుమ్మల
వాస్తవాలు తెలుసుకుని ఆవేదన వ్యక్తం చేసిన జస్టిస్ చంద్రకుమార్

ఖమ్మం, నవంబర్ 10 (పీపుల్స్ డైరీ) : వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారంలో పేదల ముసుగులో కొందరు అక్రమార్కులు భూమాఫియాగా ఏర్పడి, సమాంతర పాలన సాగించారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా వెల్లడించారు. నిరుపేదల ఇళ్ల స్థలాల ఆశలను ఆసరాగా చేసుకుని వారి నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ, భయానక వాతావరణాన్ని సృష్టించారని తెలిపారు. అర్హులైన పేదలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారంలో మిగిలిన అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ హైకోర్టు విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ చంద్రకుమార్ మంగళవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా వెలుగుమట్లలో చోటుచేసుకున్న పరిణామాలు, భూముల ఆక్రమణలు, ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన చర్యలు, అధికారిక రికార్డుల్లోని వాస్తవాలను మంత్రి ఆయనకు వివరించారు.

పోలీసులు వెళ్లలేని పరిస్థితి.. సూడోరాజ్యం!

వెలుగుమట్లలోని సర్వే నంబర్లు 147, 148, 149లో ఉన్న భూములకు సంబంధించి గతంలో భారీగా అక్రమ ఆక్రమణలు చోటుచేసుకున్నాయని మంత్రి వివరించారు. కొందరు వ్యక్తులు పేదల పేరుతో అక్రమ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని, నిరుపేదల నుంచి డబ్బులు వసూలు చేస్తూ సొంతంగా సూడోరాజ్యాన్ని నడిపారని తెలిపారు.



చివరకు పోలీసులు సైతం అక్కడికి వెళ్లలేని విధంగా భయానక పరిస్థితులు సృష్టించారని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ అమాయకులను నమ్మించి, వారి నుంచి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైకోర్టు, సీసీఎల్‌ఏ ఆదేశాల మేరకే తొలగింపులు

భూదాన్ భూముల్లో జరిగిన అక్రమ ఆక్రమణలపై హైకోర్టు, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్‌ఏ) 2023లో జారీ చేసిన ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం చట్టబద్ధంగా తొలగింపు చర్యలు చేపట్టిం దని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ చర్యలు నిరుపేదలకు వ్యతిరేకం కాదని, పేదల పేరుతో అక్రమాలకు పాల్పడిన భూమాఫియా నుంచి ప్రభుత్వ భూములను కాపాడేం దుకేనని వివరించారు.

నన్ను తప్పుదోవ పట్టించారు : జస్టిస్ చంద్రకుమార్

మంత్రి తుమ్మల అధికారిక రికార్డులు, ఆధారాలతో సహా పూర్తి వివరాలను వెల్లడించడంతో జస్టిస్ చంద్రకుమార్ విస్మయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వెలుగుమట్ల వ్యవహారం వెనుక ఇంతటి అక్రమాలు, భూమాఫియా కార్యకలాపాలు ఉన్నాయన్న వాస్తవాలు తనకు తెలియకుండా చేశారని, కొందరు వ్యక్తులు తప్పుదు సమాచారం ఇచ్చి తనను తప్పుదోవ పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు.

అర్హులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

నిజమైన నిరుపేదలకు అన్యాయం జరగనివ్వబోమని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయి విచారణలో అర్హులుగా గుర్తించిన వారికి ఇప్పటికే నివాస స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడంతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న దరఖాస్తులను సైతం సమగ్రంగా పరిశీలించి, నిజంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని, వారి ఆశలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని మంత్రి తేల్చిచెప్పారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044, e-mail : peoplesdairydaily@gmail.com